PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 20-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 108 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం..

అక్టోబరు దాకా ఎదురుచూడాల్సిందేనా..!




2లో

## 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు : మమతా బెనర్జీ



2లో

## వారికి తాగడానికి నీళ్లే లేవు..

బాటిళ్లకు నాణ్యత కోసం పిటిషనా? : సుప్రీంకోర్టు



2లో

## అనకాపల్లిలో పట్టపగలే బ్యాంకు దోపిడీకి విఫలయత్నం



అనకాపల్లి పట్టణం: అనకాపల్లి లోని కెనరా బ్యాంకులో దుండగులు దోపిడీకి ప్రయత్నించగా బ్యాంకు మేనేజర్ చాకచక్యంగా వ్యవహరించడంతో వారు పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. అనకాపల్లిలోని రింగ్‌రోడ్‌లో కెనరా బ్యాంకు వద్దకు మధ్యాహ్నం సమయంలో రెండు వాహనాల్లో ఏడుగురు వ్యక్తులు వచ్చారు. వీరిలో ఐదుగురు లోపలికి ప్రవేశించారు. మహిళా మేనేజర్‌కి గన్ చూపించి బెదిరించారు. వెంటనే అప్రమత్తమైన మేనేజర్ అలారం నొక్కడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అదనపు ఎస్పీ మోహన్ రావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పేజి 2లో

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం



2లో..

**అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం**
**ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు**
**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## ఇంట గెలిచాం కాబట్టే.. రచ్చ గెలుస్తున్నాం: వెంకయ్యనాయుడు



2లో

## నకిలీ మద్యం కేసు..

జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట



2లో

అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు.

## మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన.. మంత్రి లోకేశ్ ఆసక్తికర పోస్ట్

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన వస్తుందని ఆయన తెలిపారు. "పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు నినాదాలకంటే పెద్దవైతే గుర్తింపు తథ్యం. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు.. బలమైన, విశ్వసనీయ జ్యూరీ దక్కింది. అవార్డు ఏంటి? విజేత ఎవరు? మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన" అని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి పెట్టిన ఈ పోస్ట్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది.



## దిల్లీలో ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు

దిల్లీ: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు దిల్లీలో ఘనంగా నిర్వహించారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కూటమి ఎంపీల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు కేంద్రమంత్రికి బర్త్‌డే విషెస్ తెలిపారు.

పేజి 2లో



## తిరుమలలో తమిళనాడు భక్తుల అత్యుత్సాహం!



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అన్నాడీఎంకే పోస్టర్లను ప్రదర్శిస్తూ వీడియో చిత్రీకరించారు. సోషల్ మీడియాలో ఇది వైరల్‌గా మారింది. తిరుమల కొండపై రాజకీయ ప్రచారాలపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా తమిళనాడు భక్తులు ప్రవర్తించడంపై తితిదే స్పందించింది.

"తమిళనాడుకు చెందిన భక్తులు శ్రీవారి ఆలయ పరిసరాల్లో రాజకీయ నేతల ఫొటోలతో ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. తితిదే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మా దృష్టికి వచ్చింది. ఆ బ్యానర్‌ను ప్రదర్శించడమే కాకుండా రీల్స్ తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిసింది. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తితిదే సీపీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రేమ వివాహం..

కట్నం కోసం భార్యను హతమార్చిన భర్త



తాండూరు పట్టణం: ప్రేమ వివాహం చేసుకొని ఏడాది కూడా దాటకముందే అదనపు కట్నం కోసం భార్యను కొట్టి చంపాడో భర్త. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది.

పేజి 2లో

## ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి...

### కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి: కేటీఆర్



భువనగిరి: 'సర్పంచి ఫలితాలు స్ఫూర్తి కావాలి. ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి. పార్టీ శ్రేణులు మనస్పర్థలు వీడి.. సంఘటితంగా పని చేయాలి. కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. అందుకు అందరం కంకణ బద్దులు కావాలి" అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యానివాహక అధ్యక్షుడు కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పేజి 2లో

- ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు.
- పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు జనవరిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.
- యాదాద్రి భువనగిరి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇదే స్ఫూర్తితో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడాలని కోరారు.

# ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు

### ఎకనమిక్ టైమ్స్ అవార్డు పై ఎంపిల హర్షం

### చంద్రబాబును సన్మానించిన టిడిపి ఎంపిలు

న్యూఢిల్లీ,డిసెంబర్18:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అరుదైన గౌరవం దక్కింది. ఎకనామిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు నాయుడును టీడీపీ ఎంపీలు ఘనంగా సన్మానించారు. సీఎం చంద్రబాబుకు బొబ్బిలి వీణను విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు బహుకరించారు. సీఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శాలువాతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎందరికో స్ఫూర్తినిస్తుందని ఎంపీలు ప్రశంసించారు. రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధితోపాటు పారిశ్రామికవృద్ధికి ఇంకా చాలా చేయాల్సి ఉందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరో వైపు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు జన్మదినం ఈ రోజు కావడంతో సీఎం సన్మాన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లోని టీడీపీ ఎంపీలంతా పాల్గొన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ఎంపీలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని ఎంపీలంతా సన్మానించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో సీఎం సమావేశమయ్యారు.శుక్రవారం సైతం న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు బిజీ బిజీగా గడపనున్నారు. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అనుమతులతోపాటు ఆమోదం తెలిపే అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు రేపటితో అంటే.. డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

### దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్

### కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత

### ఈ పోరాటం ఇంతటితో ఆగదని స్పష్టీకరణ

### కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక



విజయవాడ,డిసెంబర్18: రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడీకి చెక్ పడదు. ప్రజా సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు ఛార్జ్ చేస్తారు. కనీస వసతుల రూమ్ కావాలంటే రోజుకు రూ.10 వేలు, ఐసీయూలో రోజుకు కనీసం రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయం.

మా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేయడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టాం. ఎక్కడైనా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, అక్కడ టీచింగ్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. అప్పుడు ఆ ఆస్పత్రిలో, మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు అందరూ అందుబాటులో ఉంటారు. దీంతో పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాని వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టం వచ్చినట్లు ఛార్జ్ చేయలేవు. మేము నాడు తలపెట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే, మన పిల్లలకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటు లోకి వస్తాయి. దాని వల్ల వైద్య విద్య కోరుకునే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని జగన్ అన్నారు.ఇప్పుడు చంద్రబాబు ఆ పని చేయకపోగా, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర్దిస్తూ, స్కామ్‌లు చేస్తున్నారు. స్కామ్‌ల విషయంలో చంద్రబాబు నాలుగు అడుగులు ఎక్కువ వేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక స్కామ్ అయితే, ఆ తర్వాత రెండేళ్ల పాటు, ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం మరో స్కామ్. అంటే అక్కడున్న భూమి, భవనాలు, పని చేసే వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, నిర్వహణ మాత్రం ప్రైవేటువారిది. అంటే ఖర్చు ప్రభుత్వానిది. సంపద ప్రైవేటువారికి. ఒక మెడికల్ కాలేజీలో జీతాలు ఏడాదికి కనీసం రూ.60 కోట్లు. రెండేళ్లకు రూ.120 కోట్లు. అంటే ఆ లెక్కన 10 మెడికల్ కాలేజీల సిబ్బందికి రెండేళ్లపాటు జీతంగా కనీసం రూ.1200 కోట్లు అవుతుంది. ఇలాంటి స్కామ్‌లు దేశంలో ఎక్కడా ఉండవన్నారు. మా

# ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి...

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జనవరిలో కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక దురాగతాలకు పాల్పడిందని, అయినా చెప్పుకోదగ్గ స్థానాల్లో గెలవలేకపోయారని విమర్శించారు. యాదాద్రి జిల్లాలో వచ్చిన ఫలితాల స్ఫూర్తితో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరు నిలిచినా.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రేవంత్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లను వేధింపులకు గురిచేసినా.. అక్రమంగా తొలగించినా.. వారి తరఫున న్యాయపోరాటం చేయడానికి జిల్లా కేంద్రాలలో లీగల్ సెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కర్నే ప్రభాకర్ బూడిద బిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ వివాహం..

## కట్నం కోసం భార్యను హతమార్చిన భర్త

మొదటి పేజీ తరువాయి

పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్‌తో అనూష(22)కు 8 నెలల క్రితం వివాహమైంది. ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అనంతరం భర్త, అత్త మామలతో కలిసి ఉంటోంది. కొన్ని రోజులుగా కట్నం తేవాలని అత్త, మామ, భర్త వేధించడం ప్రారంభించారు. 3 రోజుల క్రితం భర్త పరమేశ్ దాడి చేయడంతో అనూషకు గాయాలయ్యాయి. తల్లి, సోదరుడు తీసుకెళ్లి చికిత్స చేయించారు. గురువారం సోదరుడితో కలిసి పుట్టింటికి వెళుతున్న అనూషను పరమేశ్ వచ్చి ఇంటికి తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లాక మరోసారి ఇద్దరూ గొడవ పడ్డారు. భర్త పరమేశ్ తీవ్రంగా కొట్టడంతో అపస్మారక స్థితికి చేరుకుంది. స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దిల్లీలో ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీఎం రమేశ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బైరెడ్డి శబరి, శ్రీభరత్, కేశినేని చిన్ని, హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట గెలిచాం కాబట్టే.. రచ్చ గెలుస్తున్నాం: వెంకయ్యనాయుడు

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తే మన దేశం మరింత ముందుకు వెళ్తుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇప్పటికే గణనీయమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు.

"ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్ అని ఐఎంఎఫ్ నివేదిక ఇచ్చింది. అమెరికాలోని ప్రముఖ వైద్యుల్లో సగం మంది భారతీయులే. ఇంట గెలిచాం.. కాబట్టే రచ్చ గెలుస్తున్నాం. సవాళ్లను గుర్తించి ముందుకెళ్లాలి. సంపద, సంక్షేమం అందరికీ అందాలి. 18 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.. వారిని ఆదుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా, దౌత్యపరంగా దేశం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. 9 ఏళ్ల క్రితం 15 శాతానికే పరిమితైన డిజిటల్ వినియోగం.. నేడు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంతో 48 శాతానికి చేరింది. విద్యార్థులు దీనిపై మరింత దృష్టిపెట్టాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసు..

## జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు. ఏ2 జగన్‌మోహన్‌రావు, ఏ18 జోగి రమేశ్, ఏ19 జోగి రాము బెయిల్ పిటిషన్లను విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు తిరస్కరించింది. కొంతమంది నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. నేటితో రిమాండ్ ముగియనుండటంతో జోగి రమేశ్, జోగి రాము సహా 13 మంది నిందితులను అధికారులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 31 వరకు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది.

## అనకాపల్లిలో పట్టపగలే బ్యాంకు దోపిడీకి విఫలయత్నం

మొదటి పేజీ తరువాయి

దుండగులు పట్టపగలే బ్యాంకులోకి ప్రవేశించి దోపిడీకి యత్నించడంతో ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహారు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం..

# హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం..

మొదటి పేజీ తరువాయి

అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో భారత హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం ఎదురైంది. ఈ విధానం వల్ల వీసా కోసం దరఖాస్తుదారులు వచ్చే ఏడాది అక్టోబరు దాకా ఎదురుచూడాల్సిన పరిస్థితి తలెత్తింది. చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. డిసెంబరు-జనవరిలో జరగాల్సిన హెచ్-1బీ, హెచ్-4 వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు.

**మరో 20 దేశాలపై ప్రయాణ నిషేధం**

డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందుకు వీలుగా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రతలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అగ్రరాజ్యం తెలిపింది.

# 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు : మమతా బెనర్జీ

మొదటి పేజీ తరువాయి

జాతీయ ఉపాధి హామీ పథకం పేరును 'వీబీ-జీ రామ్ జీ'గా మార్చడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు జాతీయ నాయకులను గౌరవించకపోయినా తాము గౌరవిస్తామని భాజపాను పరోక్షంగా ఉద్దేశిస్తూ అన్నారు. ఈ క్రమంలో తమ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు పెట్టనున్నామని ప్రకటించారు.

"కేంద్ర ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని నిర్ణయించినందుకు సిగ్గుపడుతున్నా. ఎందుకంటే.. నేనూ ఈ దేశ పౌరురాలినే. మనం ఇప్పుడు జాతిపితను కూడా మరచిపోతున్నాం" అని ఓ బిజినెస్ కాంక్లేవ్‌లో దీదీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చేపడుతున్న కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెడుతున్నామన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంతో దీదీ ఈ విధంగా మాట్లాడారు.

'జీ రామ్ జీ'కి లోక్‌సభ ఆమోదం.. బిల్లు ప్రతులు చించేసిన విపక్ష ఎంపీలు

జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించిన దీదీ.. కర్మశ్రీ పథకం కింద లబ్ధిదారులకు 75 రోజులపాటు పనిని కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్తులో దీనిని 100 రోజులకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కేంద్ర నిధులు ఇవ్వనప్పటికీ రాష్ట్ర నిధులతోనే దీనిని కొనసాగిస్తున్నామని చెప్పారు.

# వారికి తాగడానికి నీళ్లే లేవు..

## బాటిళ్లకు నాణ్యత కోసం పిటిషనా? : సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మంచినీళ్ల బాటిళ్లకు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీస తాగు నీరే అందడం లేదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఇది కేవలం 'లగ్జరీ వ్యాజ్యమే' అంటూ పిటిషన్‌ను తిరస్కరించింది.

ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతా ప్రమాణాలను మెరుగుపర్చేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "ఇది అర్బన్-రిచ్ మనస్తత్వంతో వేసిన పిటిషనే. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా మందికి తాగు నీటి సరఫరా సరిగా లేదు. వారు శుద్ధి చేయని జలాలపై ఆధారపడుతున్నారు. ముందు వారి సంగతి ఆలోచిద్దాం. నీళ్ల బాటిళ్ల నాణ్యత గురించి తర్వాత చూద్దాం" అని ధర్మాసనం తెలిపింది.

ఆ గ్రామంలో జనాభా 1500.. 3 నెలల్లో జననాలు 27,000..!

"అమెరికా, జపాన్, ఈయూ మార్గదర్శకాలను మన దేశంలో ప్రవేశపెట్టగలమా? అనే విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి. భారత్‌లోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవాలి. గాంధీజీ దేశానికి వచ్చినప్పుడు.. ఆయన చాలా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారు. మీరు కూడా అలా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను సందర్శించండి. అక్కడి ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో చూడండి. అప్పుడు మీకు మన దేశం అంటే ఏంటో అర్థమవుతుంది" అని పిటిషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. ముగ్గురు మావోయిస్టుల మృతి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీకి చెందినవారిగా గుర్తించారు. మృతి చెందిన వారిలో మద్వి జోగ, సోది బండి, నుప్పో భజ్నీ ఉన్నారు. ఎస్పీ కిరణ్ చవాన్ ఈ ఘటనను ధ్రువీకరించారు. గొల్లపల్లి ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే సమాచారం ఆధారంగా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. అటవీ పర్వత ప్రాంతాన్ని డీఆర్‌జీ సిబ్బంది చుట్టుముట్టారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు, అనేకమంది మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం.

# విద్యార్థులకు అలెర్ట్ చలికి పాఠశాల సమయాల్లో మార్పులు

**- కొత్త సమయం ఉదయం 9:40 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 19**
తెలంగాణలోని ఉత్తర జిల్లాల్లో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా అటవీ ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి.
ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు, గజగజ వణికించే చలిగాలుల కారణంగా పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. విద్యా సంస్థల పనివేళలను మారుస్తూ గురువారం కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని రకాల విద్యా సంస్థలు మార్చిన సమయాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాత సమయం ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు. కొత్త సమయం ఉదయం 9:40 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు. గత కొన్ని రోజులుగా జిల్లాలో ఉష్ణో?గ్రతలు 6 నుంచి 7 మధ్య నమోదవుతున్నాయి. ముఖ్యంగా భీంపూర్ మండలం అర్లి (టి) వంటి గ్రామాలు తీవ్ర చలి గుప్పిట్లో ఉన్నాయి. అదిలాబాద్‌తో పాటు పక్కనే ఉన్న కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన సమయము.

# మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

**ఇద్దరికి రూ. ఐదు లక్షల చొప్పున ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిరిసిల్ల జిల్లా: ప్రతినిధి**
ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పత్రాలను పలువురికి ధ్రువీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి భార్య కూన లావణ్యకు, అలాగే గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా కింద రూ. ఐదు లక్షల చొప్పున ఇద్దరికి జమ అయ్యాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పలువురికి ధ్రువీకరణ పత్రాలను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుత్రిక పై హరీష్ కటాక్షం...!!

**- పేద విద్యార్థిని పీజీ వైద్యవిద్య రుణం కోసం బ్యాంకులో తన స్వగృహాన్ని మార్టిగేజ్ చేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారు**

**- మమత అనే అమ్మాయికి పీజీ ఎంట్రన్స్ లో సీటు వచ్చినా ట్యూషన్ ఫీజులకు ప్రతీఏటా రూ.7.50లక్షలు చెల్లించాలన్న కళాశాల యాజమాన్యం**

**- బ్యాంకు రుణం కోసం వెళ్లగా ఏదైనా ఆస్థిని తనఖా పెడితేనే రుణం మంజూరు చేస్తామనే బ్యాంకర్స్...**

**- ఈనెల 18వ తేదీన ట్యూషన్ ఫీజు చెల్లించి కాలేజీలో చేరకుంటే పీజీ సీటును తిరస్కరించే పరిస్థితి**

**- ఇదే విషయాన్ని హరీశ్ రావు గారి దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థిని మమత, ఆమె తండ్రి కొంక రామచంద్రం**

**- క్షణం ఆలస్యం చేయకుండా సిద్దిపేటలోని తన స్వగృహాన్ని బ్యాంకులో తనఖా పెట్టి రూ. 20 లక్షల ఎడ్యూ కేషన్ లోన్ మంజూరు చేయించిన హరీశ్ రావు గారు.**

**- హాస్టల్ ఫీజు లక్ష రూపాయలు ఇచ్చిన హరీష్ రావు**

**- నాడు ఆటో కార్మికుల కోసం... నేడు నిరుపేద విద్యార్థిని చదువు కోసం హరీష్ రావు గారి ఆపన్నహస్తం**

**- మరో గొప్ప మానవతా... ఔదార్యాన్ని చాటి చెప్పిన హరీష్ రావు...**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు గారు మరోసారి తన మానవతా ఔదార్యాన్ని చాటిచెప్పారు. ఆపదలో ఉన్నారంటే ఆగమేఘాల మీద స్పందించే హరీశ్ రావు గారు తాజాగా ఓ నిరుపేద వైద్యవిద్యార్థిని భవిష్యత్తుకు చేయూత అందించారు. ఆ విద్యార్థినికి బ్యాంకు రుణం దక్కడానికి ఏకంగా తన సొంత ఇంటినే తనఖా పెట్టి పెద్దమనసు చాటుకున్నారు. సిద్దిపేటకు చెందిన కొంక రామచంద్రం టైలరింగ్ వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన పెద్ద కుమార్తె మమత విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసింది. పీజీ ఎంట్రన్స్ పరీక్ష రాయగా మహబూబ్నగర్ లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో పీజీ సీటు వచ్చింది. ప్రభుత్వ కన్వీనర్ కోటా లోనే సీటు వచ్చినప్పటికీ మూడేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ. 7.50 లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఈనెల 18వ తేదీ చివరి గడువు ఉంది. ఆర్థిక స్తోమత లేని రామచంద్రం అంత డబ్బు చెల్లించలేక మనోవేదనకు గురయ్యాడు. బ్యాంకులో ఎడ్యుకేషన్ లోన్ కోసం ప్రయత్నించగా ఏవైనా ఆస్తులు మార్టిగేజ్ చేస్తేనే లోన్ ఇస్తామని బ్యాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని చెప్పడంతో ఆ దారి కూడా మూసుకపోయింది. దీంతో గతంలో తన కూతుళ్లకు ఎంబీబీఎస్ సీట్లు వచ్చినప్పుడు హరీష్ రావు గారు ఆర్థిక సహాయం చేసిన విషయం గుర్తుకొచ్చి.. మళ్లీ ఆయనే ఆదుకుంటారని భావించి ఈ విషయాన్ని చేరవేశారు. విషయం తెలవగానే వెంటనే హరీష్ రావు గారు స్పందించి సిద్దిపేటలోని తన ఇంటిని మార్టిగేజ్ చేసి మూడేళ్లకు సరిపడా దాదాపు రూ. 20 లక్షల రూపాయల ఎడ్యుకేషన్ లోను మంజూరు చేయించారు. దీంతో ఆ డబ్బులను కళాశాలలో చెల్లించి సీటు దక్కించుకున్నారు.



**- అప్పు చేయొద్దు... హాస్టల్ ఫీజు కూడా ఇచ్చిన హరీష్ రావు..**

**మొదటి సంవత్సరం హాస్టల్ కు లక్ష రూపాయలు అవుతుందని హరీష్ రావు గారి దృష్టికి రాగ మళ్ళీ హాస్టల్ ఫిజు కు ఎలాంటి అప్పు చేయొద్దని అ లక్ష రూపాయలు కూడా నేనే చెల్లెస్తా అని హరీష్ రావు గారు ఇచ్చారు...**

**- నాడు ఆటో కార్మికులకు అండగా..**

**- నేడు పేద విద్యార్థిని చదువుకు చేయూతగా..**

సిద్దిపేట నియోజకవర్గంలోని ఆటో కార్మికుల సంక్షేమం కోసం మూడేళ్ల క్రితం తన ఇంటిని మార్టిగేజ్ చేసి బ్యాంకు ద్వారా రుణం ఇప్పించారు. ఆ ఫలితంగానే సిద్దిపేట ఆటో క్రెడిట్ కో - ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు కావడమే గాకుండా వందలాది మంది ఆటో కార్మికులకు కొండంత భరోసాగా నిలిచింది. నేడు రుణం పొందిన ఆటో కార్మికులు ప్రతీ నెల పొదుపు చేస్తూ రుణం డబ్బులను వాయిదాలు లేకుండా చెల్లిస్తున్నారు. ఆపత్కాలంలో తమకు సొసైటీ ఉందని గట్టి ధీమాను హరీష్ రావు గారు వారికి కల్పించారు. ఆయన చేసిన సహాయం వందలాదిమంది ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహద పడింది. నేడు నిరుపేద విద్యార్థిని మమత కు వైద్యవిద్యకు సంబంధించి పీజీ ఎంట్రన్స్ లో సీటు దక్కినా కనీసం ట్యూషన్ ఫీజు లేక.. ఆ సీటు నే కోల్పోయే పరిస్థితి తలెత్తింది. విషయం తన దృష్టికి రావడంతో ఆ అమ్మాయికి బ్యాంకు రుణం అందడానికి తన స్వగృహాన్ని మరోసారి మార్టిగేజ్ చేయడానికి కూడా వెనుకాడలేదు. ఈ ప్రక్రియ శరవేగంగా జరిగేలా యూనియన్ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ.. సబ్ రిజిస్టర్ ద్వారా ఇంటి పత్రాలను మార్టిగేజ్ చేసి సరైన సమయానికి మమత కు ఎడ్యుకేషన్ లోన్ మంజూరు కావడంలోనూ చొరవ చూపారు. నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు.
గత కొన్ని రోజులుగా జిల్లాలో ఉష్ణో?గ్రతలు 6ళీ%జ% నుంచి 7ళీ%జ% మధ్య నమోదవుతున్నాయి. ముఖ్యంగా భీంపూర్ మండలం అర్లి (టి) వంటి గ్రామాలు తీవ్ర చలి గుప్పిట్లో ఉన్నాయి. అదిలాబాద్‌తో పాటు పక్కనే ఉన్న కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన సమయము.

# నితీష్‌కుమార్ చర్యపై జావేద్ అక్తర్ ఆగ్రహం



**మేకార్తి దినపత్రిక,**
న్యూఢిల్లీ : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఓ మహిళా వైద్యురాలి హిజాబ్‌ను తొలగించడాన్ని గేయ రచయిత జావేద్ అక్తర్ తీవ్రంగా ఖండించారు. ఆ వైద్యురాలికి నితీశ్‌కుమార్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్‌మీడియా వేదికగా గురువారం ఆయన ఈ ఘటనను ఖండించారు. "మహిళలు సాంప్రదాయకంగా పాటించే పరదా (ముసుగు)ని తీవ్రంగా వ్యతిరేకిస్తానని నా గురించి తెలిసిన వారందరికీ తెలుసు. అంటే దానర్థం.. ఒక ముస్లిం వైద్యురాలి పట్ల నితీశ్‌కుమార్ వ్యవహరించిన తీరుని ఎంతమాత్రం సమర్థిస్తామని కాదు. ఈ దుశ్చర్యను నేను అత్యంత కఠిన పదజాలంతో ఖండిస్తున్నాను. నితీశ్ కుమార్ వెంటనే ఆ మహిళా వైద్యురాలికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఒక ముస్లిం మహిళా వైద్యురాలి పట్ల ప్రవర్తించిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. పాట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఓ మహిళా డాక్టర్ హిజాబ్‌ను నితీశ్ కుమార్ బలవంతంగా లాగడంతో విమర్శలు వస్తున్నాయి. ఆయుష్ డాక్టర్లకు సర్టిఫికెట్ల ప్రదానం సందర్భంగా సోమవారం ఈ ఘటన జరిగింది.

# రసూలబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విజయం

**- గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన పి.అనూష స్వామి గౌడ్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
రసులబాద్ గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు: అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు. సమానత్వం: కుల, మత, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరికీ సమానమైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సేవ: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను ప్రజల చెంతకు వచ్చి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.



# నూతన సర్పంచ్ కొమురయ్యను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా తాజా మాజీ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని రాంపూర్ గ్రామ నూతన సర్పంచ్ శెట్టే కొమురయ్య, ఉప సర్పంచ్ నిమ్మ లక్ష్మరెడ్డి, వార్డు సభ్యులు కలిసి ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో 114 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన రాంపూర్ గ్రామ సర్పంచ్ శెట్టే కొమురయ్య, ఉప సర్పంచ్ నిమ్మ లక్ష్మరెడ్డి, వార్డు సభ్యులు కలిసి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సర్పంచ్ కొమురయ్యను ఉపసర్పంచ్ లక్ష్మరెడ్డిని కొమ్మూరు ప్రతాప్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురయ్యను అభినందించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రైతు బిడ్డ కొమురయ్య సర్పంచిగా గెలవడం సంతోషమని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తన సహకరించిలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు బండారి పద్మ బండారి శ్రీలత, బండారి రేణుక, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ శెట్టే ఓజయ్య, కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శేవల్ల రాజయ్య, రాంపూర్ గ్రామ స్కూల్ మాజీ చైర్మన్ బండారి సిద్దయ్య, మంతెన హన్మరెడ్డి, బండారి పెద్దమనిషి సిద్దయ్య, మాజీ కోఅప్షన్ సభ్యులు బండారి వెంకయ్య, బండారి శ్రీశైలం, భవాని ట్రేడర్స్ ప్రొప్రైటర్ నిమ్మ లక్ష్మరెడ్డి, దొడ్డి వెంకటయ్య, శెట్టే ఐలయ్య, నిమ్మ అంజిరెడ్డి, దొడ్డి సిద్దయ్య, ముప్పారపు సిద్దయ్య, నిమ్మ రామ్ రెడ్డి, బొప్పనపల్లి బాలేష్, దొడ్డి బీరయ్య, ముప్పారపు శ్రీకాంత్, బండారి అజయ్ తో పాటు తదితరులు ఉన్నారు.



# ఇది ప్రజల విజయం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా (స్వతంత్ర,) అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన మల్లు గారి పద్మ నర్సాగౌడ్ సార్ రాజకీయాలకు ఎవరికి సాధ్యం కానిది నేటి సమాజంలో కాసులు మరియు మద్యం దామోహమని సోషల్ మీడియాలో. మసి పూసి మారేడు కాయ చేసి ఈరోజుల్లో కనివిని ఎరుగని రీతిలో ఒక సర్పంచ్ అభ్యర్థి కేవలం బ్యాలెట్ నమూనా పేపర్ ఖర్చు లతో ఇలాంటి అంగులు ఆరాటాలు లేకుండా డోర్ పోస్టర్లు వాల్ పోస్టర్లు మరియు డోర్ పోస్టర్లు వాల్ పోస్టర్లు మైకులు ఫ్లెక్సీలు మైకులు లేకుండా సాధారణ ప్రజల ఆకాంక్ష యువత చేయూతతో గ్రామ అభివృద్ధి దేయంగా పోటీలో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# స్వర్గీయ శ్రీ పాటి రాజం. గారి 32వ వర్ధంతి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 గంభీరావుపేట రిపోర్టర్



విగ్రహ కమిటీ కో కన్వీనర్ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం పంతులు మరియు మా అనాధ స్వఛరేద సంస్థ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు పాటి రాజము గారి కుటుంబ సభ్యులు మరియు వార్డ్ సభ్యులు గొల్ల సుశాంతిక రెడ్డి మల్ల రాజనర్స్ అక్క పెళ్లి పద్మ బాలయ్య ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాల మహానాడు ఐక్యవేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు మరియు గ్రామ ప్రజలు దోసల గూడెం పురనివాసులు పాటి రాజము అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రూప్-3 ఫలితాల్లో సత్తా చాటిన గంభీరావుపేట యువకుడు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడికాడి వెంకటి,వెంకటలక్ష్మి దంపతుల కుమారుడైన గుడికాడి నాగరాజు కి 2019 సంవత్సరంలో కానిస్టేబుల్ కి ఒక మార్కుతో పోవడం జరిగింది. 2024 సంవత్సరంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు కానీ అందులో డేట్ అఫ్ బర్త్ వల్ల ఉద్యోగం రాలేకపోయింది, ఎస్సై జాబు కూడా రెండు మార్కులతో పోవడంతో, నిరాశ చంద్రిక పట్టుదలతో చదువుతూ, గ్రూప్ 2 గ్రూప్ 4 రెండు మార్కులతో పోవడం జరిగింది. అటు తల్లిదండ్రులకు పొలం పనులు చేసుకుంటూ, కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ సంస్థలు పనిచేసుకుంటూ, రాత్రి పగలు శ్రమించి, పట్టుదలతో చదివి గురువారం రోజున వెలబడిన గ్రూప్ త్రీ లో 1081 ర్యాంకు సత్తా చాటడం జరిగింది.

# పిన్నింటి రేఖ విజయం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామం నాలుగో వార్డ్ లో విజయం సాధించిన ప్రముఖ తెలంగాణ కళాకారులు పిన్నింటి రత్నం సతీమణి పిన్నింటి రేఖ విజయం సాధించారు ఈ సందరరేగా మాట్లాడుతూ కేవలం నామినేషన్ 250 రూపాయలతోనూ గెలిచానని మందుకు డబ్బుకు ప్రలోభాలకు గురికాకుండా స్వఛమైన ఓటును స్వేఛగా వేశారని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కును స్వఛరేదంగా వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు .

# గట్టుబుత్కూర్ గ్రామ దేవాలయాల్లో చోరీ




మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 19 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని దేవాలయాల్లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గట్టుబూత్కూర్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో ఆరు గ్రాముల బంగారు పుస్తెలు, ఇత్తడి పళ్లెం, ఇత్తడి ప్రమిదలు, ఇత్తడి హారతిని దొంగలు అపహరించారు. వీటి విలువ సుమారు రూ.20 వేల వరకు ఉంటుందని అదే విధంగా గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఏడు గ్రాముల బంగారు పుస్తెలు, ఒక ముక్కు పోగు, ఇత్తడి హారతి ప్లేటు, రెండు ఇత్తడి ప్రమిదలను దొంగిలించారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.22 వేల వరకు ఉంటుందని తెలిపారు.ఈ ఘటనపై గంగాధర ఎస్సై వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్మికవర్గంపై దాడి ప్రతిఘటన ఉద్యమాలు

**– అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య ఎ.ఐ.ఆర్.టి.డబ్ల్యు.ఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.ఆర్.లక్ష్మయ్య**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్

బిజెపి కూటమి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ ఇచ్చింది. దానిపై భారత కార్మిక వర్గం వెను వెంటనే స్పందించింది. కార్మిక సంఘాలన్నీ ఫిబ్రవరిలో జాతీయ సమ్మె చేయాలని నిర?యించాయి. డిసెంబర్ 22న జరుగనున్న ట్రేడ్ యూనియన్ల సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు సమ్మె తేదీ ప్రకటించనున్నాయి. ఫిబ్రవరిలో జరగనున్న సమ్మె విస్త ృత స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత దేశంలో కార్మిక వర్గం మీద జరుగుతున్న దాడి కేవలం భారత దేశానికే పరిమితమా? దీని అసలు మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకోవటం అవసరం.

పోర్చుగీస్, ఇటలీ, ఫ్రాన్స్, గ్రీస్ దేశాలలో కార్మిక వర్గం ఇటీవల దేశవ్యాప్త సమ్మెలు చేసింది. ఇంకా అనేక ఇతర దేశాలలో ఈ కాలంలో పెద్ద ఎత్తున సమ్మెలు, ఆందోళనలు జరుగుతున్నాయి. వీటన్నింటిలో పూసల్లో దారంలా ఉన్న ఒక ముఖ్యమైన అంశం కార్మిక చట్టాలలో మార్పులు చేయడం, పని గంటలు పెంచడం, శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలికమైన ఎలాంటి సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాల నియామకం, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాల పెరుగుదల లేకపోవడం, ప్రజలపై పన్నుల భారం పెంచి కార్పొరేట్లకు పన్నుల రాయితీలు కల్పించడం. ఇవే అన్ని దేశాలలో జరిగిన, జరుగుతున్న ఆందోళనలలో కీలకమైన సమస్యలు. ఈ నేపథ్యంలోనే భారతదేశంలో లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని మనం గుర్తించాలి. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు సహజ వనరులతో సహా దేశ సంపద లూటీకి అవకాశం కల్పిస్తున్నాయి. వీటితోపాటు కార్మిక వర్గ హక్కులు, వేతనాలపై దాడి చేసి ఇబ్బడి ముబ్బడిగా సంపదను పెంచుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయనే కీలకమైన అంశాన్ని మనం అర్థం చేసుకోవాలి.

## చట్టాల్లో కార్మిక వ్యతిరేక మార్పులు–పోర్చుగీసు సమ్మె

పోర్చుగీసు ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులను ప్రతిపాదించింది. అందులో 1. శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలిక ప్రాతిపదికన, ఎలాంటి భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు లేకుండా కార్మికులను పనిలో నియమించుకునే స్వేఛ యజమానులకు ఇవ్వడం. 2. సంఘాలను ఏర్పాటు చేసుకోవడం మీద నిషేధాలు విధించడం. 3. సంయుక్త బేరసారాల మీద ఆంక్షలు. 4. ప్రసూతి సెలవుల కుదింపు 5. తల్లిదండ్రుల భద్రత సదుపాయాలపై కోత. ప్రధానమైన సవరణలు. వీటికి వ్యతిరేకంగా పోర్చుగీసులో అతి పెద్ద ట్రేడ్ యూనియన్ అయిన సిజిటిపి, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ ప్రభుత్వం తలపెట్టిన కార్మిక చట్టాల సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది. గంట, రెండు గంటలు వారంలో ఒకరోజు సమ్మెలతో ప్రారంభించి నవంబర్ 8వ తేదీన దేశ రాజధాని లెస్బిన్‌లో లక్షకు పైగా కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించింది (పోర్చుగీసు దేశ జనాభా ఒక కోటి 70 లక్షలు మాత్రమే). ఆ ప్రదర్శన ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. కార్మిక చట్టాలలో ప్రతిపాదించిన సవరణలు రద్దు చేయకపోతే డిసెంబర్ 11వ తేదీన సమ్మెకు పోతామని ప్రకటించింది. ఆ రోజు నుంచి డిసెంబర్ 10 వరకూ ప్రతి ప్రాంతం, ప్రతి పరిశ్రమలో, ప్రతి షిఫ్ట్ లోని కార్మికులందరికీ ఈ వివరాలు తెలియజేసి సమ్మెకు వాళ్ళ ఆమోదం తీసుకోవడం ప్రధాన క్యాంపెయిన్‌గా నడిచింది. ఈ క్యాంపెయిన్ సిజిటిపి నిర్వహించిన ఈ క్యాంపెయిన్ ఫలితంగా మరొక ట్రేడ్ యూనియన్ యు.జి.టి కూడా అనివార్యంగా డిసెంబర్ 11 న తాము కూడా దేశవ్యాప్త సమ్మెకు వెళుతున్నట్లుగా ప్రకటించాల్సి వచ్చింది. ఆ విధంగా సమైక్య దేశవ్యాప్త సమ్మె డిసెంబర్ 11న అత్యంత జయప్రదంగా జరిగింది. తాత్కాలిక ప్రాతిపదికన పని చేస్తున్న కొద్దిమంది కార్మికులు మాత్రమే అనివార్యమైన పరిస్థితులలో విధులకు హాజరయ్యారు. మిగతా కార్మికులంతా పోర్టు, రైల్వే, తపాలా, వైద్యరంగం, రోడ్డు రవాణా దాదాపుగా స్తంభించిపోయాయి. డిసెంబర్ 11 సమ్మె ఒక నిరసన చర్య మాత్రమేనని కార్మిక చట్టాల సవరణ ప్రతిపాదనలు రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం నిద్రపోదని మరోసారి ప్రభుత్వానికి హెచ్చరించారు.



## కార్మిక వ్యతిరేక బడ్జెట్ ఇటలీ సమ్మె

ఇటలీలో ప్రస్తుతం నియంత ృత్వ ప్రభుత్వం ఉంది. ఇది ఆమోదించిన బడ్జెట్‌లో 1.వేతన పెరుగుదలపై నిషేధం. 2.అశాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు. 3.వేతనాలు, పెన్షన్లు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెంచకపోవడం. 4. విద్య, వైద్యం, గ ృహ నిర్మాణ, రవాణా రంగాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడం. 5. రక్షణ రంగానికి భారీగా నిధులు పెంచడం కీలకమైన అంశాలు. వీటికి వ్యతిరేకంగా యు.ఎస్.బి, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ

# ప్రమాదాల నివారణకు భారీ గేట్ల ఏర్పాటు

**– సర్కిల్ సీఐ ఎల్ శ్రీను**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు భారీ గేట్లు ఏర్పాటు చేసినట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను,ఎస్ఐ నవీన్ తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ అధికారులు తెలిపారు. శుక్రవారం స్థానిక లక్ష్మి నర్సింహా ఆటో మొబైల్ యజమాని బద్దిపడిగ నర్సింహా రెడ్డి సౌజన్యంతో నూతనంగా అందజేసిన 2 భారీగేట్ల ను చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్గాల్లో జాతీయ రహదారిపై సీఐ,ఎస్ఐ లు ప్రారంభించారు. ఈ సందరరేగా సీఐ శ్రీను మాట్లాడుతూ. పట్టణంలో వివిధ బ్లాక్‌స్పాట్ల వద్ద ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించడానికి భారిగేట్ల ప్రమాదాల గుర్తింపు సూచికల బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.. ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్త ృత అవగాహన కల్పిస్తున్నట్లు పోలీస్ అధికారులు. భారీగేట్ల ఏర్పాటకు




సహకరించిన నర్సింహా రెడ్డిని పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎలుగల మల్లేశం, తౌట రామాంజనేయులు,ఉప్పల నాగరాజు గుప్త, అంబాల శ్రీనివాస్ గౌడ్,బూరుగు సురేష్ గౌడ్,బండి గోవర్ధన్ గౌడ్, గందె వేణు,గణేష్ తివారి, కర్క కరాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పాలిస్టర్ వస్త్రం కూలి పెంచాలని డిసెంబర్ 23 న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**– సి ఐ టియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపు**

**– ఈరోజు చంద్రంపేటలో ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు , వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలి పెంచాలని డిసెంబర్ 23 మంగళవారం రోజున సిరిసిల్ల కొత్త బస్టాండు సినారె కళామందిర్ పక్కనగల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఈరోజు చంద్రంపేట ఏరియాలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందరరేగా సి ఐ టి యు పవర్ లో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు , వార్పిన్, వైపని కార్మికులకు కూలి ఒప్పందం గడువు ముగిసి 20 నెలలు అవుతున్నప్పటికీ యజమానులు కూలి పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు కూలి ఒప్పందం గడువు ముగిసినందున కూలి పెంచాలని పలుమార్లు యజమానులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యజమానులు కూలిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత లేబర్ అధికారులకు మరియు చేనేత జౌళి శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు వారు కూడా ఇలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు డిసెంబర్ 1వ. తేదీన యజమానుల సంఘానికి 15 రోజుల్లోపు కూలి పెంచాలని లేకుంటే సమ్మెకు వెళ్తామని సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యజమానుల నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రానందున కార్మికుల కూలీ పెంచుకోవడంలో భాగంగా డిసెంబర్ 23 మంగళవారం రోజున పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం ముందు ధర్నా కార్యక్రమం చేయాలని నిర?యించడం జరిగిందని ఇట్టి ధర్నా కార్యక్రమంలో సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు , ఆసాములు , వార్పిన్ , వైపని కార్మికులందరూ డిసెంబర్ 23 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 10 గంటల వరకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ సినారె కళామందిర్ పక్కన ఉన్న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద యెత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నక్క దేవదాస్ , సబ్బని చంద్రకాంత్ , ఎక్కల్ దేవి జగదీష్ , చెముటి రాము , రమేష్ , రాజు , ప్రసాద్ , మల్లేశం , పర్శరాములు , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గం ప్రజలకు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నా

**- నియోజకవర్గం ఎనిమిది మండలాల్లో మెజారిటీ స్థానాల్లో బి ఆర్ ఎస్ గెలుపు .**
**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

చేర్యాల ,కొమురవెల్లి, మద్దూర్, దులిమిట్ట, మండలాల్లో వివిధ గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులతో చేర్యాల పట్టణం రేణుక గార్డెన్స్ లో ఆత్మీయ అభినందన సభ లో పాల్గొన్నారు. జనగామ ఎమ్మెల్యే డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ సభకు నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూలిమిట్ట నాలుగు మండలాల్లో 52 గ్రామాలు ఉంటే 31 మంది బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారున్నారు. జనగామ జిల్లా ప్రాంతంలో 79 గ్రామాలు ఉంటే దాదాపు 49 గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారున్నారు. జనగామ నియోజకవర్గానికి సంబంధించి 131 గ్రామాల్లో 73 టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు గెలుపొందితే మరో ముగ్గురు బిఆర్ఎస్ రెబల్స్ మొత్తంగా 76 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 43 వస్తే బిఆర్ఎస్ పార్టీకి 76 వచ్చేయని అన్నారు. బిజెపి ఆరు, సిపిఎం పార్టీకి ఒకటి రావడం జరిగిందన్నారు . ఇవి వాస్తవమైన లెక్కలు కానీ నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్లు 7000 సీట్లు గెలుపొందాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ 3000 కి వెళ్ళిపోతుందని అన్నారు. వాళ్లు గెలిచింది 6000 మాత్రమే అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపొందినవి 4000 జనగామలో కూడా 66 అని తప్పుడు లెక్కలు చెప్పారు ఏ గ్రామాల్లో ఏ పార్టీ గెలుపొంది బిఆర్ఎస్ ఎన్ని స్థానాల్లో గెలిచిందని సిస్టం కూడా రెడీ చేసి విడుదల చేశాం అని తెలిపారు .ముగ్గురు రెబల్స్ ఇంకిపోయినట్లు వారిని కూడా బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నాము .ఇది ఒక అదుతేమైన విషయం జనగామ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభంజనంలా విజయదుంభి మోగించింది అన్నారు .మెజార్టీ ఛానల్ లో సర్పంచులు వార్డు మెంబర్లు ఉపసర్పంచ్లుగా బిఆర్ఎస్ పార్టీ గెలుపొందిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కంటే 80% సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు 90% గెలుపొందారని తెలిపారు ఎనిమిదికి ఎనిమిది మండల్లో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కూడా బిఆర్ఎస్ పార్టీ సూచించిన వారే ఎన్నుకోవడం జరిగిందన్నారు. జనగామ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు మంచి మెజార్టీ ఇచ్చారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# పాడి రైతుల అధోగతి. ప్రభుత్వ పర్యవేక్షణ లేదు మరి?

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండల పరిధిలోగల,అచ్యుతాపురం గ్రామ పంచాయితీ లోనిపాడి రైతులు, మరియు నారవారిగూడెం పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ పాడి రైతులు అచ్యుతాపురం లోకి బయట నుంచి వచ్చి ఒక ప్రైవేటు పాల వ్యాపారస్తుడుఇ క్కడ రైతుల దగ్గర నుంచి పాలను పడుతూ ఉన్నాడు, ఒక గేద ఈని న దగ్గర నుండి, పాలు మానేసే వరకు అంటే సంవత్సరం నర, రెండు సంవత్సరముల వరకు ప్రతి రైతు దగ్గర నుండి ఒక లీటరుకు, మచ్చునకు 100 గ్రాముల పాలను ఫ్రీగాతీసుకుని మొదలు 4.5:5.6 వరకు వెన్న శాతం చూపిస్తూ, ఒక గేదపాలను మానివేసే వరకు అంటే రెండు సంవత్సరం వరకు ఇదే వెన్న శాతాన్ని చూపిస్తూ,పాడి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నాడు. ఇక్కడ పాడి రైతులు లబోదిబోమంటూ నారు. అటు దమ్మపేట వెళ్లాలన్న ఇటు అశ్వరావుపేట వెళ్లాలన్న పాల కేంద్రానికి దూరం అవటం మూలాన పాల కేంద్రం వాడు ఇచ్చిన రేటునేతీసుకుంటూ ఉంటున్నారు పాడి రైతులు అడిగే వారు లేరు ప్రభుత్వ పాల డైరీ లేదు ఇదే అదునుగా ఈ వ్యాపారస్తుడు భావించి, వెన్న శాతం లో గాని, పాయింటు ఒక్కంటికి రేటు విషయంలో గానీ, మచ్చుకై తీసుకుని 100 గ్రాముల పాల విషయంలో కానీ, ఇ క్కడ పాడి రైతులకు అన్నిట నష్టమే జరుగుతున్నది, తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ పాల డైరీ ని పెట్టాలని, ఈ కొనుగోలు దారుణాన్ని అక్రమాన్ని అరికట్టాలని పాడి రైతులు కోరుకుంటున్నారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం మూడు నెలల నుంచే కట్నం వేధింపులు

**- ప్రేమించి పెళ్లి చేసుకున్న తొమ్మిది నెలలకే భార్య హత్య**
**- భర్త చేతిలో బలైన అనూష కట్న దాహానికి మరో ప్రాణం బలి**

**మేకార్తి దినపత్రిక,**




వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కట్న దాహం మరో ప్రాణాన్ని బలితీసుకుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తే కట్నం కోసం భార్యను దారుణంగా హతమార్చిన ఘటన కలకలం రేపింది.లితాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రాంతంలో నివసించే అనూష (20), పరమేష్ ఇద్దరూ పరస్పరం ప్రేమించుకున్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఏడాది మార్చి 12వ తేదీన వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మూడు నెలల నుంచే కట్నం తేవాలంటూ పరమేష్ అనూషను వేధించడం ప్రారంభించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో నిన్న మరోసారి కట్నం విషయమై దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి లోనైన పరమేష్ కర్రతో అనూషను విచక్షణారహితంగా కొట్టినట్లు సమాచారం. తీవ్ర గాయాల పాలైన ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మ ృతురాలి మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమ పెళ్లిగా ప్రారంభమైన జీవితం కట్న దాహంతో ముగియడంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సలాక్పూర్ గ్రామ సర్పంచ్ మౌనిక అనిల్ కుమార్ ఘనవిజయం.

**- గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




సలాక్పూర్ గ్రామ సర్పంచ్గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు:అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రితో ఆర్.బి.ఐ గవర్నర్ భేటీ.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాద పూర్వకంగా కలిశారు. బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ఆర్బీఐ గవర్నర్ , జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో భేటీ అయ్యారు.ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వం పలు విభాగాల్లో అమలు చేస్తున్న సంస్కరణలను ముఖ్యమంత్రి ఆర్బీఐ గవర్నర్ కి వివరించారు. విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగం పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు. మరిన్ని సంస్కరణలు, ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణలో యాక్ట్‌ను నోటిఫై చేయాలని ఆర్బీఐ గవర్నర్ ఈ సందరరేగా ముఖ్యమంత్రి ని కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ విషయంలో ఆర్బీఐ తీసుకుంటున్న చొరవతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్ల క్లెయిమ్ క్యాంపెయినింగ్ తదితర అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 19 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా జూబ్లీహిల్స్ లో మొక్కలు నాటిన బిగ్ బాస్ కాంటెస్టెంట్ మరియు రాను ముంబైయ్ కి రాను సాంగ్ ఫేమ్ రాము రాథోడ్ రాము రాథోడ్ మాట్లాడుతూ మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని రక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర నియోజకవర్గం

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్ పల్లి గ్రామ సర్పంచ్



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కోమరి బాలరాజు మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్ లు మబ్బు వెంకట్ రాములు , వన్నం ఆంజనేయులు , గద్వాల చిన్న బురాన్ , బిఆర్ఎస్ నాయకులు ఉప్పరి బాలు , నక్కబురాన్ , మండ్ల రాజ్ కుమార్ , వన్నం అశోక్ , వన్నం ఆశన్న తదితరులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందరరేగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.

# పైడిపల్లిలో సర్పంచ్ ఎన్నికల లో హింస.. ఉద్రిక్తతకు దారి తీసిన నిరసనలు

- పోలింగ్ సిబ్బందిపై దాడి పోలీసు వాహనాల ధ్వంసం
- శాంతిభద్రతల పరిరక్షణకు గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు రెండు కేసులు నమోదు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19

జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో తేదీ 17-12-2025న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓట్ల లెక్కింపు పూర్తైన అనంతరం ఎన్నికల్లో ఓటమి చెందిన ఒక వ్యక్తి తన అనుచరులు మరియు కొందరు గ్రామస్తులతో కలిసి పోలింగ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.ఆందోళనకారులు పోలింగ్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ, బ్యాలెట్ బాక్సులను తరలించకుండా అడ్డుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు పోలీసులు సుమారు రెండు గంటల పాటు వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ వారు వినకుండా ప్రతిఘటించారు.ఆందోళనకారులు పోలింగ్ సిబ్బంది మరియు పోలింగ్ సామాగ్రిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. దీంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు స్వల్ప లాఠీచార్జి నిర్వహించారు. అయినప్పటికీ ఆందోళనకారులు పోలీసు అధికారులపై రాళ్లు రువ్వడంతో పాటు పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు.ఈ ఘటనలో నలుగురు పోలీసు అధికారులకు గాయాలు కాగా, రెండు పోలీసు వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. పరిస్థితి మరింత తీవ్రంగా మారడంతో ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి ఆందోళనకారులను చెదరగొట్టారు.అనంతరం బ్యాలెట్ బాక్సులు మరియు పోలింగ్ సిబ్బందిని పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య సురక్షితంగా అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై రిటర్నింగ్ అధికారి ( ఆర్ ఓ ) మరియు పోలీసు అధికారులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు, అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ( ఎం సి సి ) ఉల్లంఘనకు సంబంధించి




వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి. రఘు చందర్ స్పష్టం చేశారు.

# అఖండ తాండవం 2 చిత్రాన్ని వీక్షించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



నందిగామ పట్టణం విజయ టాకీస్‌లో గురువారం నాడు కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అఖండ తాండవం%-%2 చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా థియేటర్ వద్ద ఉత్సాహభరిత వాతావరణం నెలకొన్నది సినిమా అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ధార్మిక విలువలు సనాతన సంస్కృతి ధైర్యం మరియు న్యాయానికి ప్రతీకగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి సందేశాన్ని ఇస్తుందని ప్రశంసించారు కుటుంబ సమేతంగా వీక్షించదగిన చిత్రమని పేర్కొంటూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కలిసి చిత్రాన్ని వీక్షించారు

# పాడి రైతుల అధోగతి. ప్రభుత్వ పర్యవేక్షణ లేదు మరి?

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



అశ్వరావుపేట, డిసెంబర్ 19, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండల పరిధిలోగల,అచ్యుతాపురం గ్రామ పంచాయితీ లోనిపాడి రైతులు, మరియు నారవారిగూడెం పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ పాడి రైతులు అచ్యుతాపురం లోకి బయట నుంచి వచ్చి ఒక ప్రైవేటు పాల వ్యాపారస్తుడుఇ క్కడ రైతుల దగ్గర నుంచి పాలను పడుతూ ఉన్నాడు, ఒక గేద ఈని న దగ్గర నుండి, పాలు మానేసే వరకు అంటే సంవత్సరం నర, రెండు సంవత్సరముల వరకు ప్రతి రైతు దగ్గర నుండి ఒక లీటరుకు, మచ్చునకు 100 గ్రాముల పాలను ఫ్రీగాతీసుకుని మొదలు 4.5:5.6 వరకు వెన్న శాతం చూపిస్తూ, ఒక గేదపాలను మానివేసే వరకు అంటే రెండు సంవత్సరం వరకు ఇదే వెన్న శాతాన్ని చూపిస్తూ,పాడి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నాడు. ఇక్కడ పాడి రైతులు లబోదిబోమంటూ నారు. అటు దమ్మపేట వెళ్లాలన్న ఇటు అశ్వరావుపేట వెళ్లాలన్న పాల కేంద్రానికి దూరం అవటం మూలాన పాల కేంద్రం వాడు ఇచ్చిన రేటునేతీసుకుంటూ ఉంటున్నారు పాడి రైతులు అడిగే వారు లేరు ప్రభుత్వ పాల డైరీ లేదు ఇదే అదునుగా ఈ వ్యాపారస్తుడు భావించి, వెన్న శాతం లో గాని, పాయింటు ఒక్కంటికి రేటు విషయంలో గానీ, మచ్చుకై తీసుకుని 100 గ్రాముల పాల విషయంలో కానీ, ఇ క్కడ పాడి రైతులకు అన్నిట నష్టమే జరుగుతున్నది, తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ పాల డైరీ ని పెట్టాలని, ఈ కొనుగోలు దారుణాన్ని అక్రమాన్ని అరికట్టాలని పాడి రైతులు కోరుకుంటున్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి జిల్లా కలెక్టర్...

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించబడిన సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం తన ఛాంబర్ లో సాధారణ పరిశీలకులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయడం వల్ల ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బందిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమొహాన్, డి పి ఓ మురళీ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా కలెక్టర్ ను సన్మానం చేసిన అధికారులు..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా లో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు ఎన్నికల నిర్వహణ లో బాధ్యత గా పని చేసిన వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా గురువారం ఎంపిడిఓ లు, వివిధ ఎన్నికల సిబ్బంది కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.

# మేడారానికి సుఖమైన బసు ప్రయాణం,,!!

- ప్రవేటు వాహనాల్లో వెళ్లిప్రమా దాల్లో చిక్కుకోవద్దు,,
- జారకొచ్చెమహిళలకు ఉచిత బస్సు ప్రయణం,,,
- అన్ని డిపోలనుంచి మేడారాని కి సుఖంగావెళ్లిరావచ్చును,,,
- మేడారం బస్టాండు తాడ్వాయి ఏటూరునాగారంలో కంట్రోలర్స్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19




మహజాతరకు వచ్చేప్రయణికులకు సుఖమైన ప్రయణం ఉందని హన్మకొండ, అధికారులు తెలిపారు, ఈసందర్భంగా మాట్లాడుతు, మహజాతరను పురస్కరించుకుని ప్రయణికులకు సరిపోయెవిధంగా బస్సులను వేశామన్నారు హన్మకొండ డిపో ఆర్ ఎం, ,డి ఎం మాట్లాడుతు హన్మకొండనుంచి ప్రతిరోజు బస్సులు తాడ్వాయిమీదుగా నడుస్తున్నాయి,పస్రా మీదనుంచికూడ బస్సులు వస్తున్నాయన్నారు, అన్నిరకాల బస్సులు నడుస్తున్నాయన్నారు మేడారంలోని ఆర్టిసి వైజంక్షన్ వద్దకు నడుస్తున్నాయి కంట్రోలర్లు ఎప్పటికి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు ఆర్టిబస్సులలో వెళ్లితె ప్రయణం సుఖంగా ఉంటుంది, ప్రవేటు వాహనాలలో వెళ్లితె ప్రమాదాలు కోనితెచ్చుకోవద్దన్నారు, పస్రాలొ సైతం మూలమలుపు వద్ద ఆర్టిసి అధికారులు ఉంటారన్నారు, మహజాతరకు రెండునెలల ముందుగానె బస్సులను నడుపుతున్నారు, నెలముందుగానె రోడ్డువిస్తరణకు ముందుగానే బస్సులు గద్దెల ముందుకు నడిసినాయన్నారు భక్తులు కూడా హర్షంవ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు, భక్తుల ముల్లెమూటలు భద్రంగా ఉంటాయన్నారు మేడారం వచ్చిన భక్తులు దేవతలను దర్శించుకుని సామానులు కొనుగోలు చేసుకుని తిరిగివెల్లవచ్చును, గమ్యస్తానాలకు సుఖంగా వెల్లవచ్చును, భక్తులకు ఈసారి అదనంగా ఆర్టిసి బస్సులను నడుపుతున్నామన్నారు,,భక్తులకు తెలిపిన విధంగా సౌకర్యాల కల్పనను అధికారులు సిద్దంచేసెందుకు చర్యలు చేపడుతున్నట్లు తొలుపారు గతంలొ ఏర్పడిన సమస్యలను, లోటుపాట్లను ఈసారి అధికమించి మెరుగు పరుచుతున్నట్లు తెలుపారు,

# ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కలిసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి ముఖ్యపాత్ర పోషించిన షబ్బీర్ అలీ ని అమే ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# పీఎం స్వనిధి రుణాలను వాడుకొని సక్రమంగా చెల్లించినందుకు గాను గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



8వ కాలనీ అల్లూర్ ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల కు జనవరి 26 న న్యూ ఢిల్లీ లో జరగబోయే గణతంత్ర వేడుకలో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాలసాని శ్రీమతి నిర్మల గారిని ఘనంగా సత్కరించటం జరిగింది..పీఎం స్వనిది పథకం ద్వారా రుణాలను పొంది సకాలంలో రుణాలను చెల్లించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 8వ కాలనీ అల్లూరు కి చెందిన చిరు వ్యాపారి నిర్మలకి కేంద్ర ప్రభుత్వం తరపున పిలుపు రావడం జరిగిందన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించిన బాలసాని నిర్మలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వ రుణాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,పోట్ల వెంకటి,లింగం నాయక్,గంధం శంకర్,ఐలవేని అనిల్ కుమార్,వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి ,నర్మద,అరెల్లి స్వరూప, రజిత,లు పాల్గొన్నారు....

# జై జ్యోతి!! జై క్రాంతి!!!

## నూతన సర్పంచులకు ఉపసర్పంచ్లకు ఘన సన్మానం మాలి కులస్తులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



వాంకిడి మండల మహాత్మా జ్యోతిబా పూలే మాలి సంక్షేమ సంఘంలి ఆధ్వర్యంలో మాలి కుల నాయకులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ బెండరే కృష్ణాజి బంబారా, వాడుగురే సంతోష్ సమేల,మోహుర్లే బాపూజీ సరండి,నాగోషె భాగ్య శ్రీ,అన్నారావ్, మరియు 12 సభ్యులు ఉపసర్పంచ్ గా ఎన్నికైన కుల వారిని మాలి సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వాడై బాబూరావు, మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ, జనరల్ మరియు బీసీ రిజర్వేషన్లు వచ్చే స్థానలలో మాలి సమాజం ఏకమై బారి మెజార్టీతో గెలిపియ్యాలి అన్నారు, ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునులే నారాయణ,మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు,అఖిల భారత మాలి మహా సంఘ జిల్లా అధ్యక్షుడు గురునులే మెంగజి, మండల ప్రచార కార్యదర్శి సెండే సుధాకర్ మరియు గ్రామాల పటేళ్లు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలుపొందిన వైద్య విద్యార్థిని నికితను సన్మానించిన వెంకటయ్య గౌడ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో మూడో విడతలో సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన కేఎన్ నికిత వైద్య విద్యార్థిని బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, ఘనంగా సంస్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాగే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తన చదువును కొనసాగించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాయకులు న్యాయవాది కావాలి గోవిందు తదితరులు పాల్గొన్నారు

# దమ్మన్నపేట గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తా... చంద్రశేఖర్ రెడ్డి..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మనంపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి తొమ్మిది రోజులు ఆయన వెంట ప్రచారంలో భాగంగా 283 ఓట్ల మెజారిటీతో దమ్మన్నపేట గ్రామ ప్రజలకు అక్కాచెల్లెళ్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ గెలుపు బి ఆర్ ఎస్ సంక్షేమ పథకాలు కేటీఆర్ కెసిఆర్ రవీందర్రావు గ్రామాలలో చేసినటువంటి అభివృద్ధిని చూసి దమ్మనపేట గ్రామస్తులు ఓటు వేసి గెలిపించాలని దమ్మన్నపేట గ్రామ ప్రజలందరికీ బిఆర్ఎస్ తరపున ధన్యవాదాలు తెలిపారు.. యువజన నాయకులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మన కార్యకర్తలు చాలా కష్టపడ్డారని ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు కేటీఆర్ కెసిఆర్ రవీందర్రావు ఆశీస్సులతో ఈ గ్రామాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకపోతామని తెలిపారు, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దమ్మన్నపేట గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అందరి సహకారంతో దమ్మన్నపేట గ్రామాన్ని మరిన్ని రూపురేఖలు మారుస్తానని గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని కేటీఆర్ కెసిఆర్ రవీందర్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు ప్రజలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# విజయ ఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**- అమ్రాబాద్ మండలంలో హస్తం హవా**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏమిటో చూపించింది. మన్ననూర్, మాచారం, అమ్రాబాద్, కోత్తపల్లి, వెంకటేశ్వర్ల బావి,సారపల్లి, తుర్కపల్లి, మాధవానిపల్లి, జంగంరెడ్డి పల్లి, బ్రహ్మ గిరి లో కాంగ్రెస్ జెండా ని ఎగురవేశారు. ఇందులో ఉన్న సర్పంచ్ ల్లో మన్ననూరు అత్యధిక అభ్యర్థి మంజుల 1304 మెజార్టీ తో విజయ ఢంకా మోగించింది. గెలిచిన గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ బాణ సంచాలు పెల్చి సంబరాలు చేసుకున్నారు.ఇన్ని రోజులుగా వేచి ఉన్నందుకు తగిన ఫలితం దక్కింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఊరికి సేవా చేసుకునే అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం: గంట రవి కుమార్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి వ్యవహారాలు, గాంధీ కుటుంబ వారసుల అక్రమాలు బయటపడుతుండటాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నేతలు మరోసారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వ్యవహరిస్తున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగాన్ని విస్మరిస్తూ బీజేపీ కార్యాలయాలపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 70 ఏళ్ల పాలనలో దేశాన్ని అవినీతిమయం చేసిన పార్టీ కాంగ్రెస్సేనని, వారి పాలనలో చేయని అవినీతి, అక్రమాలు లేవని ఆరోపించారు. 1975లో దేశంపై ఎమర్జెన్సీ విధించిన చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. తమ అవినీతి బాగోతం వెలుగులోకి వస్తుండటాన్ని తట్టుకోలేక అప్రజాస్వామిక విధానాలను అవలంబించడం సిగ్గుచేటని అన్నారు. గత చరిత్ర తెలియనట్టు ప్రస్తుత కాంగ్రెస్ నేతలు నిరసనలు చేయడం హాస్యాస్పదమని, కాంగ్రెస్ విధానాల వల్లే దేశ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ఎదుర్కొన్నవాళ్లమేనని, ఇలాంటి నిరసనలు, దాడులు కొనసాగితే తగిన విధంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి కాంగ్రెస్ నేతలు సహకరించలేకపోతున్నారని, ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను విస్మరిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు.

# కొమురయ్యకు నివాళులర్పించిన పగడాల

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



పరకాల నియోజకవర్గం నడికూడా మండల్ పులిగిల్ల గ్రామానికి చెందిన సీవీర్ న్యూస్ రిపోర్టర్ ఇనగాల కిషోర్ తండ్రి ఇనగాల కొమురయ్య మరణించగా వారి పార్థివ దేహానికి పూలు వేసిన నివాళు లర్పించి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో సలుపల సురేష్ జాల ఇంద్రసేనారెడ్డి చిలుక జాయిష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు.ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్‌బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్‌బీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళబీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్,గుంటి స్వప్న,సమత,నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలి రండి

**- పరకాల, భూపాలపల్లి, ములుగు లో గోడ ప్రతుల ఆవిష్కరణ**

**- భూపాలపల్లి, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుల పిలుపు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19

సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలకు న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసాచారి, వేణుగోపాలచారి లు పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను గురువారం భూపాలపల్లి ములుగు జిల్లా కోర్టుల ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వల్లనే న్యాయవాదులపై, జడ్జీలపై దాడులు జరుగుతున్నాయని, హత్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ 80 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని వారు అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న



పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హారవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పంచగిరి బిక్షపతి, మెరుగు రవీందర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బల్ల మహేందర్, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, స్పోర్ట్స్ సెక్రటరీ ఇందారపు శివకుమార్, పరకాల సీనియర్ న్యాయవాది పొన్నం రాజిరెడ్డి, పి.వెంకటరమణ, లక్కం శంకర్, దొగ్గెల రమేష్, తడక సురేష్, రమేష్, పవన్ కుమార్, భూపాలపల్లి న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస్, కూనూరు సురేష్, ఎదులాపురం శ్రీనివాస్, రఫీక్, చిరంజీవి, మధురాక్షి, తిరుమల, లావణ్య, వసంత, కవిత, సైండ్ల నాగరాజు, షేక్ మొయినుద్దీన్, ఆనందరావు, మడిపల్లి రజనీకాంత్, నీలం ప్రశాంత్, లతీఫ్, అనిల్, శ్రీనివాస్, రాజేందర్, కూనూరు రంజిత్ గౌడ్, ములుగు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, ఉపాధ్యక్షులు మేకల మహేందర్, ట్రెజరర్ బానోతు స్వామిదాస్, సంయుక్త కార్యదర్శి ఓరుగంటి రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ రాచర్ల రాజుకుమార్, ములుగు న్యాయవాదులు వెంకటేశ్వరరావు, బి చంద్రయ్య, బల్ల ప్రతాప్, రంగోజు సూర్యం, లావణ్య, మన్సూర్ అలీ, అర్చన, గౌడి శ్రావ్య, కవిత నాతి, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, చిరంజీవి, విజయ్, కల్తీ కుమారస్వామి, ప్రణయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలతో సన్మానించి అభినందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచ్ లకు కొన్ని సూచనలు చేశారు..జుక్కల్ నియోజకవర్గ ప్రజలు మనపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, పార్టీలను పక్కన పెట్టి, అందరిని కలుపుకొని పోవాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అని సూచించారు అంతేకాకుండా గ్రామాల్లోని ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఎమ్మెల్యే చెప్పారు..మీకు అందరికి నేను అండగా ఉంటూ మీ గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని భరోసా ఇచ్చారు ఇదే సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను వీడి, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో



చేరారువీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**- అచ్చంపేట మండలం, రంగాపూర్ గ్రామం**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 19



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో గెలుపు-ఓటముల నేపథ్యంలో కాంగ్రెస్, బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య తీవ్ర స్థాయికి చేరిన వాగ్దానం హింసాత్మక ఘర్షణకు దారి తీసింది అని ఎన్నికల ఫలితాల సమయంలో మొదలైన మాటల యుద్ధం క్షణాల్లోనే అదుపు తప్పి, ఇరువర్గాలు ఒకరి పై ఒకరు దాడులకు పాల్పడ్డారు అని, ఈ ఘర్షణలో కార్యకర్తలు రాళ్లు మరియు కర్రలతో దాడి చేసుకున్నట్లు సమాచారం. దీంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది అని, పలువురికి గాయాలు కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి బయపడ్డ పరిస్థితి ఏర్పడింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని లాఠీఛార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి ని అదుపులోకి తీసుకువచ్చి గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘటన పై కేసులు నమోదు చేసి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అచ్చంపేట ఎస్ఐ సద్దాం హుస్సేన్ చెప్పారు. ఎన్నికల గెలుపు ఓటములను ప్రశాంతంగా స్వీకరించాల్సిన రాజకీయ పార్టీల కార్యకర్తలు హింసకు దిగడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు





మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీవేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. గత ఏడాదిలో తమన్నా నటించిన ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో

## ఛాన్సు లేకపోయినా శ్రీలీల అదే క్రేజ్!



'గుంటూరు కారం' తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన 'రాబిన్ హుడ్' తో వైఫల్యం తప్పలేదు. గుంటూరు కారం తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన రాబిన్ హుడ్ తో వైఫల్యం తప్పలేదు. పుష్ప-2 లో కిసిక్ పాటతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. ఈ క్రేజ్ తోనే అమ్మడు టాలీవుడ్ లో ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుంది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినా క్రేజీ బ్యూటీ వైరల్ అవుతుందంటే కారణం కిసిక్ సాంగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మాస్ జాతర, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు మినహా కొత్త అవకాశాలు అమ్మడికి రాలేదు. వచ్చిన అవకాశాలను కాదనుకుంటుంది. అయితే అమ్మడు మనసంతా బాలీవుడ్ పై ఉంది. ఇప్ప టికే అక్కడ కొన్ని సినిమాలకు కమిట్ అయింది. ఆషీకి-3 సహా మరో చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని కథలు విన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి సొంత భాషలో వచ్చిన అంటే సరైన కారణం మాత్రం బయటకు రాలేదు. డేట్లు సర్దుబాటు కాక వదులుకున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుంటే శ్రీలీల తల్లి బాలీ వుడ్ సినిమాలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తుందనే వార్త వినిపిస్తుంది. తెలుగు కంటే ఇతర భాషలే ఉత్త మంగా మామ్ భావిస్తోందట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. సాధారణంగా ఓ నటి సొంత భాషలో వస్తోన్న అవకాశాలు వదిలేసి ఇతర భాషలకు వెళ్తే నెగిటివిటీ స్ప్రెడ్ అవుతుంది. కానీ శ్రీలీల విషయంలో ఎలాంటి నెగిటిటీ తెరపైకి రాలేదు. ఆరకంగా శ్రీలీలకు పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ప్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే.

## సమంత, అనుష్క ప్రయాణం ఒకేలా!



అనుష్క ఇమేజ్కి అవకాశాలు రాకపోవడం ఏంటి? అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. తర్వాత అనుష్క సినిమాల వేగం తగ్గిన సంగతి తెలిసిందే. నిశబ్దం,మిస్ పొలిశెట్టి మిస్టర్ పొలిశెట్టిలో నటించింది. ఆ రెండు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ప్రస్తుతం ఘాటీలో నటిస్తోంది. మాలీవుడ్ లో కత్నార్ సినిమాతో ఎంట్రీ ఇస్తుంది. అనుష్క చేతిలో ఈ రెండు సినిమాలు మినిహా కొత్త ప్రాజెక్ట్ లు ఏవి లేవు. మరి అనుష్క అవకాశాలు రాక చేయలేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అంటే అందులో రెండవదే ఖాయం చేసుకోవాలి. అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. అనుష్క కోసమే కథలు పట్టుకుని దర్శకులు సిద్దంగా ఉన్నారు. కానీ అనుష్కనే సిద్దంగా లేక బాగా నచ్చిన స్క్రిప్ట్ లు మినహా చేయడం లేదు. సరిగ్గా ఇదే పరిస్థితుల్లో సమంత కూడా కనిపిస్తుంది. ఖుషీ తర్వాత సమంత సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా నుంచి తిరిగొచ్చిన తర్వాత నిర్మాతగా మారింది. ఇప్పటికే శుభం అనే సినిమా కూడా రిలీజ్ చేసింది. అలాగే మా ఇంటి బంగారం అనే చిత్రం చేస్తుంది. అలాగే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సమంత ఏ కారణంగా సినిమాలు చేయలేదు? అన్న చర్చ మొదలైంది. అవకాశాలు రాక చేయడం లేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అన్న డిస్కషన్ మధ్య సమంతకు అవకాశాలు రాక పోవడం ఏంటి? కో అంటే కోటి మంది నిర్మాతలు ఆమెతో వచ్చి సినిమా చేయడానికి సిద్దంగా ఉన్నారన్నది మెజార్టీ వర్గం మాట. సమంత సీరియస్ గా దృష్టి పెడితే అవకాశాలు రాకుండా ఉంటాయా? అని అంటున్నారు. అనారోగ్య పరంగా తాను ఎదుర్కున్న పరిస్థితుల కారణంగానే సమంత సినిమాలపై దృష్టి పెట్టలేదు అన్న వాదనా తెరపైకి వస్తోంది.

# బీచ్‌లు సిస్టర్స్ ముద్దు రచ్చ రచ్చ




టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా కాజల్ సినిమాలు తగ్గాయి, కానీ ఆమెకు ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత కూడా ముందులా నటించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో ఆమెకు మునుపటి మాదిరిగా సినిమా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి ఉన్న గౌరవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా కాజల్ చేసిన ఎన్నో సినిమాలు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచాయి. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ అనే విషయం తెల్సిందే. ఇటీవల మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప' సినిమాలోనూ అత్యంత కీలకమైన పార్వతిదేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో లీడ్ రోల్స్ కాకుండా ఇలా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ వస్తున్న కాజల్ అగర్వాల్ ఛాన్స్ లభిస్తే లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించేందుకు, యాక్షన్ సీన్స్ కు కూడా రెడీ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పటికీ అదే అందం, అదే ఫిజిక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. తాజాగా మరోసారి కాజల్ అగర్వాల్ ఫోటోలు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నాయి. ఈసారి ఆమె సిస్టర్ నిషా అగర్వాల్‌తో ఉన్న ఫోటోలు కావడంతో పాటు బీచ్‌లో బికినీలో ఉండటంతో మరింతగా చూపు ఆకర్షిస్తున్నాయి. కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ట్రిప్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రిప్‌లో తీసుకున్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా నిషా అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కాజల్ అగర్వాల్‌కి బీచ్‌లో కూర్చుని ముద్దు పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు సిస్టర్స్ బీచ్‌లో బికినీలో ఉన్నారు. సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో బికినీలో ఉంటే చూపు తిప్పడం కష్టం. అలాంటిది ఇద్దరు సిస్టర్స్ బికినీలో ఉండటంతో చూపు తిప్పలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ మాత్రమే కాకుండా నిషా అగర్వాల్ కూడా చాలా అందంగా ఉందని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి. సముద్రంలో వీరిద్దరూ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ కావడంతో నిషా అగర్వాల్‌కి అదృష్టం కలిసి రాలేదు కానీ, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం దక్కి ఉంటే తప్పకుండా పెద్ద హీరోయిన్‌గా పేరు దక్కించుకుని ఉండేది అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిషా అగర్వాల్ పలు సినిమాల్లో నటించినప్పటికీ లక్ కలిసి రాకపోవడంతో హిట్ పడలేదు. దాంతో అక్క కాజల్ కంటే ముందే పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలో స్థిర పడింది. ఇప్పుడు చెల్లితో పాటు అక్క కాజల్ అగర్వాల్ కూడా సంసార జీవితంలో స్థిర పడింది. వీరిని ఇలా చూసిన వారు చాలా మంది ఇద్దరు కలిసి ఏదైనా ఒక సినిమాలో నటిస్తే బాగుండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!




సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యూనరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కాస్త హిట్ ఫాంలో ఉన్న హీరోయిన్స్ ఐతే 5, 6 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. ఎలాగు తీసేది పాన్ ఇండియా సినిమా కాబట్టు బడ్జెట్ 200, 300 కోట్లు పెడుతున్నప్పుడు హీరోయిన్స్ అడిగిన రెమ్యునరేషన్ ఇచ్చేందుకు నిర్మాతలు సైతం ఓకే అనేస్తున్నారు. రుక్మిణి వసంత్ మాత్రం తెలుగులో ఎన్టీఆర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. మరి ఈ సినిమా అమ్మడికి ఏ రేంజ్ క్రేజ్ తెస్తుందో చూడాలి. ఎన్టీఆర్ సినిమా చేస్తుంది కాబట్టి ఆ తర్వాత అమ్మడికి తెలుగులో వరుస స్టార్ ఛాన్స్ లు వస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# ఐటం పాట కోసం కరీనా కపూర్ ని ట్రై చేస్తున్నారా?





ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ నత్త నడకన సాగిన షూటింగ్ ఇప్పుడు పరుగులు పెడుతోంది. చక్కా చకా షూటింగ్ పూర్తిచేసే పనిలో పడ్డారు. జులై తొలి వారంలో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అందులో ప్రభాస్ కూడా పాల్గొంటాడు. అది పూర్తయితే చిత్రీకరణ దాదాపు పూర్తయినట్లే. అటుపై పాటల చిత్రీకరణ మొద లవుతుంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటం సాంగ్ కూడా ఉంది. ప్రభాస్ మాస్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఆ పాటను డిజైన్ చేస్తున్నారు. తొలుత ఈ పాట కోసం థమన్ ఓ బాలీవుడ్ సినిమా గీతాన్ని రీమిక్స్ చేయాలని భావించాడు. కానీ తర్వాత ఆలోచన విరమించుకుని ఓ ఫ్రెష్ సాంగ్ తోనే రావాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలోనే ఆ పాటలో ఐటం భాగమా లేడీ సూపర్ స్టార్ నయనతార అయితే బాగుంటుందనుకున్నారు. ఆమెను అప్రోచ్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే నయన్ ఆ పాటలో నటించడానికి అంగీకరించలేదని తేలింది. ఆ తర్వాత మళ్లీ ఐటం సాంగ్ చర్చ రాలేదు. ప్రభాస్ పౌజీ షూటింగ్ లో బిజీగా ఉండం..రాజాసాబ్ హోల్డ్ లో పడటంతో ఎలాంటి చర్చ రాలేదు. తాజాగా షూట్ ప్రారంభమైన నేపథ్యంలో మళ్లీ ఐటం పాట లో హీరోయిన్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇండస్ట్రీలో మళ్లీ వాడి వేడి చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో మారుతి ఏకంగా బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ కోసమే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలి సింది. ఇప్పటికే ఓ ఏజెన్సీ ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. మరి ఈ ఆఫర్ విష యంలో కరీనా ఎలా స్పందిస్తుందో చూడాలి. కరీనా కపూర్ బాలీవుడ్ లో పెద్ద హీరోయిన్. తనకంటూ ఓ ఇమేజ్ ఉంది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కరీనా ఐటం పాటలకు ఒప్పు కుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# క్యూటీ పూల్ సైడ్ స్పెషల్ ట్రీట్



క్యూట్ లుక్స్ తో కుర్రకారు హృదయాలను గెలుచుకున్న యంగ్ బ్యూటీ త్రిధా చౌదరి. హిందీ, బెంగాలీ, తెలుగు చిత్రాలలో నటిస్తున్న ఈ భామ ఆశ్రమ్ వెబ్ సిరీస్ లో వేడెక్కించే పెర్ఫామెన్సెన్ తో మతులు చెడగొట్టింది. త్రిధా ఈ సిరీస్ లో రెచ్చిపోయి బోల్డ్ సన్నివేశాల్లో నటించింది. ఇప్పటికే అరడజను పైగా వెబ్ సిరీస్ లలో నటించి తన ప్రతిభను నిరూపించింది. సినిమాల పరంగాను బోల్డ్ కంటెంట్ కి అభ్యంతరం చెప్పని భామగా గుర్తింపు పొందింది. మరోవైపు త్రిధా వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఈ క్యూటీ గ్లామర్ ఎలివేషన్ కి ఎంతమాత్రం అభ్యంతరం చెప్పదు. తాజా ఫోటోషూట్ లో త్రిధా పూల్ సైడ్ అర్ధనగ్నంగా కనిపించింది. కొలనులో ఈదేందుకు సిద్ధమైన త్రిధా థై సొగసులను ఆవిష్కరిస్తూ కొంటెగా ఫోజులిచ్చింది. అయితే స్విమ్ చేయడానికి వెళుతూ ఇలాంటి ఫుల్ హ్యాండ్ డ్రెస్ తొడుక్కోవడం ఆశ్చర్యపరుస్తోంది. గాజు గ్లాసు, అందులో పానీయం, నిమ్మకాయ ఈ కాంబినేషన్ ఏమిటో కూడా అభిమానులకు అర్థం కావడం లేదు. త్రిధా ఒక్క మాట కూడా మాట్లాడకుండా కోటి భావనలు మదిలో మెదిలేలా అందమైన లుక్కుతో కట్టి పడేస్తోంది. అదే సమయంలో క్యూటీ .. హాటీ .. లవ్ లీ అంటూ యూత్ కోరస్ పాడుతూ త్రిధానే తథేకంగా వీక్షిస్తున్నారు. ప్రస్తుతం త్రిధా ఏ సినిమాలో నటిస్తోందో వెల్లడించలేదు. తదుపరి ప్రాజెక్టులపై అప్ డేట్ ఇస్తుందేమో చూడాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G),
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 20-12-2025 సంపుటి : 1 సంచిక :183 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పేదరికం మాయమవుతుంది.. అందరికీ అధిక ఆదాయం వస్తుంది

భవిష్యత్తులో డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉండదన్న మస్క్

ఏఐ రాకతో అందరికీ అధిక ఆదాయం లభిస్తుందని వ్యాఖ్య

'ట్రంప్ అకౌంట్స్' పథకంపై స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ప్రజలు డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరమే ఉండదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో 'యూనివర్సల్ హై ఇన్‌కమ్' (అందరికీ అధిక ఆదాయం) అందుబాటులోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. మిగతా 2లో

## ఆ 'పదం' అంటే నాకు చాలా ఇష్టం

తన గురించి తానే కాస్త అతిగా గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పొగిడేసుకున్నారు.

తనను తాను ప్రశంసించుకుంటూ 10 నెలల్లో 8 యుద్ధాలను ఆపేశానని.. ఇందుకు ప్రధాన కారణం టారిఫ్‌లేనంటూ వ్యాఖ్యానించారు.



తన గురించి తానే కాస్త అతిగా గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పొగిడేసుకున్నారు. తనను తాను ప్రశంసించుకుంటూ 10 నెలల్లో 8 యుద్ధాలను ఆపేశానని.. మిగతా 2లో

## ధైర్యం ఉంటే జైలుకు పంపు

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు ధైర్యం ఉంటే తనను జైలుకు పంపాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్ విసిరారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల పై జగన్ చేస్తున్న రాద్ధాంతంపై ఆయన మండిపడ్డారు.

పీపీపీ మోడల్ విధానాన్ని ప్రధాని మోడీ తీసుకొచ్చారని.. మరి ఆయన్ను కూడా జైలుకు పంపుతారా అని సత్యకుమార్ ప్రశ్నించారు.



మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు ధైర్యం ఉంటే తనను జైలుకు పంపాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్ విసిరారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల పై జగన్ చేస్తున్న రాద్ధాంతంపై ఆయన మండిపడ్డారు. పీపీపీ మోడల్ విధానాన్ని ప్రధాని మోడీ తీసుకొచ్చారని.. మరి ఆయన్ను కూడా జైలుకు వంపుతారా అని సత్యకుమార్ ప్రశ్నించారు. జగన్ మానసిక స్థితి బాగోలేదు కాబట్టే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారని విమర్శించారు.పేదలకు కూటమి ప్రభుత్వం మంచి చేస్తుంటే మిగతా 2లో

## ఆంధ్రప్రదేశ్ కు

# చేయూతనివ్వాలి

నానోలాట్ సిరీస్ పేరుతో ప్రత్యేక కాఫీ.. కిలో ధర రూ. 10,000

ఆన్‌లైన్‌లో విడుదలైన గంటల వ్యవధిలోనే పూర్తి అమ్మకాలు

నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల కృషి ఫలితమే ఈ విజయమన్న ఆనంద్ మహీంద్రా

ప్రత్యేక అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి చెందిన 'నానోలాట్ సిరీస్' విడుదలైన కొద్ది గంటల్లోనే అమ్ముడుపోవడంపై ఆయన స్పందించారు.

ఈ శుభవార్తను పంచుకున్నందుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు.

అరకు రైతులకు ఆనంద్ మహీంద్రా అందిస్తున్న నిరంతర మద్దతును చంద్రబాబు ప్రశంసించారు.


ఒక సిరీస్ విడుదలైన ఒక్క రోజులో, మరొకటి కేవలం కొన్ని గంటల్లో అమ్ముడుపోవడం అరకు కాఫీ ప్రత్యేకతకు లభిస్తున్న ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని అన్నారు.

అద్భుతమైన వార్తను పంచుకున్నారు

ఎల్లుండి నుంచి స్కూళ్లలో ముస్తాబు

ఆ కార్యక్రమం ఫెయిల్

అంతర్జాతీయంగా సత్తా చాటుతున్న మన అరకు కాఫీ



భారత్ నుంచి ఎగుమతి అయ్యే బంగారు ఆభరణాలు, తోలు, పాదరక్షలు, క్రీడా పరికరాలు, సామగ్రి, ప్లాస్టిక్, ఫర్నిచర్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఫార్మా, వైద్య పరికరాలు, ఆటోమొబైల్ పరికరాలపై ఎలాంటి పన్ను ఉండదు.

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి చెందిన 'నానోలాట్ సిరీస్' విడుదలైన కొద్ది గంటల్లోనే అమ్ముడుపోవడంపై ఆయన స్పందించారు. మిగతా 2లో

## 'వైఎస్సార్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలి'



- 35 రోజుల పాటు వైఎస్సార్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.
- వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
- సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు.

35 రోజుల పాటు వైఎస్సార్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని మిగతా 2లో

## త్వరలోనే నాకు మంత్రి పదవి వస్తుంది



- మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.
- అదృష్టం ఉంటే మంచి పదవి వస్తుందని అన్నారు.ఇన్ని రోజులు ఆగానని త్వరలోనే తనకు మంత్రి పదవి వస్తుందని చెప్పారు.

మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి మిగతా 2లో

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు

వృథాగా పోయే నీటిని వాడుకోవాలనేదే లక్ష్యం

సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

ప్రతి ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రం పాలవుతోందని అన్నారు.



సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి మిగతా 2లో

## వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల కార్యక్రమం సూపర్ సక్సెస్

కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం: జగన్

పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్

ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణ



కోటి సంతకాల కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది. చంద్రబాబు నిర్ణయాన్ని జనం తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు వైఎస్ జగన్ పోరాటం చేస్తున్నారు. మిగతా 2లో

## వైద్యులు పరిశోధనా రంగంలోనూ రాణించాలి



- వైద్యులుగా పట్టా పుచ్చుకోవడమే కాకుండా, విద్యార్థులు పరిశోధనా రంగంలోనూ రాణించేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు.
- వైద్య విద్య ప్రమాణాలను పెంచడం ద్వారానే మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించగలమని స్పష్టం చేశారు.

వైద్యులుగా పట్టా పుచ్చుకోవడమే కాకుండా, విద్యార్థులు పరిశోధనా రంగంలోనూ రాణించేలా ప్రోత్సహించాలని మిగతా 2లో

## 'తెలంగాణ రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి'

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపునకు భువనగిరి నుంచే పునాది

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం

నూతన సర్పంచ్‌ల అభినందన సభలో కేటీఆర్

రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికలైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు.

' రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు.

చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు. రాష్ట్రంలో 100-150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు.

పార్టీ ఫిరాయింపులు స్పీకర్‌కు కనబడటం లేదా..పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా స్పీకర్ కు వినపడటం లేదట.

పది మంది ఎమ్మెల్యేలు ఆడనా మగనా అని కూడా చెప్పుకోవడం లేదు.

ఏ పార్టీనో చెప్పుకోవడం లేదు. 70 ఏళ్లు నిండిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మారాల్సిన అవసరం ఏం వచ్చింది.

అసెంబ్లీలో మొఖం చాటేస్తున్నారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లున్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతాడు.

అడ్డుమారి గుడ్డిదెబ్బలో రేవంత్ సీఎం అయిండు. కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు కూడా కోపం లేదు.

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులేని విజయం

కేసీఆర్‌ను సీఎం చేసే వరకు విశ్రమించొద్దు

ఈ వ్యవహారంపై ఖచ్చితంగా కోర్టుకు వెళ్తాం.

రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికలైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్

అదేం రేవంత్ అత్త సొమ్ము కాదు.. రేవంత్ డబ్బులు ఇవ్వడం లేదని ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తరం రాస్తున్నారు. ప్రతీ జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాం. సర్పంచులపై కేసులు వేసినా భయపడాల్సిన పరిస్థితి లేదు' అని విమర్శించారు.



మాట్లాడుతూ.. ' రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి. మిగతా 2లో

## దేశంలో విద్యుత్ ఉత్పత్తి 74 శాతం బొగ్గుతోనే



- విద్యుత్ చాలా కీలకమైన రంగంగా మారందని, ప్రజలకు ప్రాథమిక అవసరంగా మారింది దీనికి తగ్గట్లుగానే డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
- పవర్ జనరేషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరాపై సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. మిగతా 2లో

# పేదరికం మాయమవుతుంది.. అందరికీ అధిక ఆదాయం వస్తుంది

అమెరికాలో ప్రవేశపెట్టిన 'ట్రంప్ అకౌంట్స్' పథకంపై బిలియనీర్ ఇన్వెస్టర్ రే డాలియో చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ మస్క్ ఈ విధంగా పేర్కొన్నారు.ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల పేదరికం పూర్తిగా తొలగిపోతుందని, సంప్రదాయ ఉద్యోగాల అవసరం కూడా తగ్గుతుందని మస్క్ చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే విషయాన్ని పునరుద్ఘాటిస్తూ, "భవిష్యత్తులో పేదరికం అనేదే ఉండదు. కాబట్టి డబ్బు ఆదా చేయాల్సిన అవసరం రాదు. అందరికీ అధిక ఆదాయం ఉంటుంది" అని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఉత్పాదకత విపరీతంగా పెరిగితే, గాలి మాదిరిగానే డబ్బే అసంబద్ధంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే, మస్క్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తి, ఇతరులకు డబ్బు దాచుకోవద్దని సలహా ఇవ్వడం విడ్డూరంగా ఉందని పలువురు నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. "అన్నీ ఉచితంగా లభిస్తే, వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఎవరికి ప్రోత్సాహం ఉంటుంది?" అని ఒకరు ప్రశ్నించగా, "అందరికీ ఆదాయం వచ్చినా, 'అధిక ఆదాయం' అనే నిర్వచనం ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది" అని మరొకరు అభిప్రాయపడ్డారు.ఇటీవలే ఎలాన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. తన స్పేస్ఎక్స్ స్టార్టప్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న నివేదికల నేపథ్యంలో ఆయన సంపద గణనీయంగా పెరిగింది.

## ఏమిటీ 'ట్రంప్ అకౌంట్స్'?

'ట్రంప్ అకౌంట్స్' అనేది అమెరికాలో కొత్తగా ప్రవేశపెట్టిన ఒక ఫెడరల్ పథకం. దీని కింద, కొత్తగా పుట్టిన పిల్లల పేరుపై తల్లిదండ్రులు ఖాతా తెరిస్తే, ప్రభుత్వం ఒకేసారి %వి%1,000 జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి, పిల్లలకు 18 ఏళ్లు వచ్చేసరికి ఆర్థికంగా భరోసా కల్పించడం దీని లక్ష్యం.

# ఆ 'పదం' అంటే నాకు చాలా ఇష్టం

ఇందుకు ప్రధాన కారణం టారిఫ్‌లేనంటూ వ్యాఖ్యానించారు. తాజాగా అమెరికా ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇంగ్లీష్ భాషలో తనకు అత్యంత ఇష్టమైన పదం 'టారిఫ్స్' అంటూ చెప్పుకొచ్చారు.మరోవైపు మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. తనకు గందరగోళ పరిస్థితి వదిలి వెళ్లారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాను అమెరికా బలాన్ని తిరిగి నిలబెట్టానని.. 10 నెలల్లో 8 యుద్ధాలను పరిష్కరించానన్నారు. ఇరాన్ అణు ముప్పును తొలగించాను. గాజాలో యుద్ధాన్ని ముగించాను. దాదాపు 3,000 ఏళ్ల అనంతరం అక్కడ శాంతిని నెలకొల్పి.. బందీలను స్వదేశానికి తీసుకొచ్చానన్న ట్రంప్.. తన ప్రభుత్వ 2026 అజెండాను ప్రజలకు వివరించారు.కాగా, అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధించిన దేశాల జాబితాను ట్రంప్ యంత్రాంగం మరింత విస్తరించింది. మరో 20 దేశాలను తాజాగా అందులోకి చేర్చింది. అమెరికా జాతీయ భద్రత, ప్రజల భద్రత ప్రయోజనాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. సంబంధిత ఉత్తర్వులపై అధ్యక్షుడు మంగళవారం సంతకం చేశారు.బుర్కినా ఫాసో, మాలీ, నైగర్, దక్షిణ సుడాన్, సిరియాపై పూర్తి ఆంక్షలు, అమెరికాలోకి ప్రవేశంపై నిషేధం విధించారు. మరో 15 దేశాలైన అంగోలా, ఆంటిగ్వా అండ్ బార్బుడా, బెనిన్, కోటె డి ఐవోయిర్, డొమినికా, గాబన్, ద గాంబియా, మలావీ, మౌర్షియానా, నైజీరియా, సెనెగల్, టాంజానియా, టోంగా, జాంబియా, జింబాబ్వే పాక్షిక నిషేధ పరిధిలోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 'వైఎస్సార్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలి'

చేపట్టాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ' రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీలు పూర్తవ్వాలి. అప్పుడు పార్టీకి 16 నుంచి 18 లక్షల సైన్యం రెడీ అవుతుంది. కమిటీల నిర్మాణం పూర్తికాగానే ఐడీ కార్డులు ఇస్తాం. కమిటీలలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉత్సాహంగా పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలి. కార్యకర్తల కష్టంతోనే కోటీ సంతకాల ఉద్యమం సక్సెస్ అయింది' అని స్పష్టం చేశారు.

# త్వరలోనే నాకు మంత్రి పదవి వస్తుంది

కీలక వ్యాఖ్యలు చేశారు. అదృష్టం ఉంటే మంచి పదవి వస్తుందని అన్నారు.ఇన్ని రోజులు ఆగానని త్వరలోనే తనకు మంత్రి పదవి వస్తుందని చెప్పారు. చాలా కాలంగా రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి గురించి మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలోనే తనకు అధిష్టానం మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు.కానీ ఇప్పుడు ఇవ్వడంలేదని అనేకసార్లు మీడియా సమావేశాల్లో అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కూడా పలుమార్లు మీడియా ముఖంగానే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నానని మంత్రి పదవి ఉంటే మరింత అభివృద్ధి చేయవచ్చని చెప్పారు. ఇక ఇప్పుడు మంత్రి పదవిపై పాజిటివ్ గా మాట్లాడటంతో కోమటిరెడ్డికి పదవిపై ఏమైనా సంకేతాలు అందాయా అనే చర్చ జరుగుతోంది.

# దేశంలో విద్యుత్ ఉత్పత్తి 74 శాతం బొగ్గుతోనే

విద్యుత్ చాలా కీలకమైన రంగంగా మారందని, ప్రజలకు ప్రాథమిక అవసరంగా మారింది దీనికి తగ్గట్లుగానే డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి పేర్కొన్నారు.పవర్ జనరేషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరాపై సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో విద్యుదుత్పత్తిలో 74 శాతం బొగ్గు రంగం ద్వారా జరుగుతోందని ఎంత డిమాండ్ పెరిగినా తగ్గట్లుగా బొగ్గు అందజేసేందుకు మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉందన్నారు.తెలంగాణలో, ఏపీలో పారిశ్రామిక, గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కొరత ఉందని, కేంద్రం ఈ సమస్యలు లేకుండా అన్ని రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తోందన్నారు. వన్ నేషన్, వన్ గ్రిడ్ పేరుతో దేశంలో ఎక్కడ విద్యుదుత్పత్తి జరిగినా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే విధంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలోనూ విద్యుత్ సరఫరాకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందిస్తోంది. రాష్ట్రంలో 5,15 లక్షల ఇండ్లకు ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద విద్యుత్? అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో తెలంగాణలో 4వేల మెగావాట్ల విద్యుత్?ఉత్పత్తికి కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

# వైద్యులు పరిశోధనా రంగంలోనూ రాణించాలి

మంత్రి సూచించారు. వైద్య విద్య ప్రమాణాలను పెంచడం ద్వారానే మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించగలమని స్పష్టం చేశారు.మెడికల్ కాలేజీల పనితీరుపై నియమించిన ఎంసీఎంసీ(మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ) కమిటీలు ప్రతి నెలా నివేదికలు ఇవ్వాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. రాష్ట్రంలో వైద్య విద్య నాణ్యతను మరింత మెరుగుపరచడం, పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడమే లక్ష్యంగా గురువారం సచివాలయంలో మంత్రి అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల పనితీరు, విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా బోధన నాణ్యతపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. దీనివల్ల నిరుపేద విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వ హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ వైద్యుల సేవలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రస్తుత మెడికల్ పీజీ అడ్మిషన్ల ప్రక్రియపైనా సమావేశంలో చర్చించారు.మెడికోలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగింది. పెరిగిన కాలేజీలు, యూజీ, పీజీ సీట్ల సంఖ్యకు అనుగుణంగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో పరిపాలనా సౌలభ్యం కోసం అధికారులు, సిబ్బంది సంఖ్యను పెంచుకోవాల్సిన అవశ్యకతను మంత్రి గుర్తించినట్లు తెలిపిన మంత్రి... అందుకు తగ్గట్లుగా అధికారులు, సిబ్బంది సంఖ్యను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని హెల్త్ సెక్రటరీ, వీసీకి సూచించారు.

## ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు.

# ఆంధ్రప్రదేశ్ కు చేయూతనివ్వాలి

ఈ శుభవార్తను పంచుకున్నందుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు. అరకు రైతులకు ఆనంద్ మహీంద్రా అందిస్తున్న నిరంతర మద్దతును చంద్రబాబు ప్రశంసించారు. ఒక సిరీస్ విడుదలైన ఒక్క రోజులో, మరొకటి కేవలం కొన్ని గంటల్లో అమ్ముడుపోవడం అరకు కాఫీ ప్రత్యేకతకు లభిస్తున్న ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని అన్నారు. అరకు కాఫీని ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్‌గా తీర్చిదిద్దిన నాంది ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంతకుముందు, అరకు కాఫీ తాజా ఘనత గురించి ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఇక్కడి కాఫీ బ్రాండ్ 'అరకు కాఫీ' సరికొత్త రికార్డు సృష్టించింది. తాజాగా విడుదల చేసిన 'నానోలాట్ సిరీస్' కాఫీ కిలో ఏకంగా రూ. 10,000 ధర పలికింది. ఇంతటి ఖరీదైనప్పటికీ, ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన రెండో విడత కాఫీ కేవలం రెండు గంటల్లోనే పూర్తిగా అమ్ముడుపోవడం విశేషం. తొలి విడత కాఫీ 24 గంటల్లోనే అమ్ముడైంది.అత్యంత అరుదైన, స్వచ్ఛమైన కాఫీగా ఈ నానోలాట్ సిరీస్‌ను పరిచయం చేశారు. ఒక్కో రైతు తమకు కేటాయించిన చిన్న చిన్న క్షేత్రాల్లో, చాలా తక్కువ పరిమాణంలో ఈ కాఫీని పండిస్తారు. ఆ గింజలను మైక్రో-బ్యాచ్‌లలో వేయించి, వాటి సహజమైన రుచి, సువాసనలు కోల్పోకుండా ప్యాక్ చేస్తారు. అందుకే దీనికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతటి డిమాండ్ ఏర్పడింది. భారతీయ అరేబికా కాఫీకి ఇప్పటివరకు లభించిన అత్యధిక ధరలలో ఇది ఒకటిగా నిలిచింది.ఈ అద్భుత విజయం వెనుక నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల అవిశ్రాంత కృషి ఉంది. అరకు లోయలోని గిరిజన రైతుల జీవితాలను మార్చేందుకు ఈ సంస్థ విశేషంగా పనిచేస్తోంది. సాధారణంగా ద్రాక్ష సాగులో వాడే 'టెర్రాయిర్' (%వతీతీశీఱతీ%) అనే ప్రత్యేక పద్ధతిని కాఫీ సాగులో ప్రవేశపెట్టింది. స్థానిక నేల, సూక్ష్మ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చడం ద్వారా అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ ఘనత సాధించిన నాంది ఫౌండేషన్ అధిపతి మనోజ్ కుమార్ బృందానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి" అని ఆనంద్ మహీంద్రా వివరించారు.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఉదయం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో ముఖ్యమంత్రి భేటీ అవ్వగా ఆయన వెంట రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులున్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. వివిధ పథకాలకు నిధుల విడుదలపై చర్చించారు. విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలన్నారు. పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. పోలవరం జాతీయ ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని, నిధులు విడుదల చేయాలని అన్నారు.జలశక్తి మంత్రితో భేటీ అనంతరం ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూర్వోదయ, సాస్కీ పథకాల గురించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వద్ద ప్రస్తావించారు. ఆ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేయూతనివ్వాలని కోరారు. అమరావతిలో జాతీయ బ్యాంకుల ప్రారంభోత్సవంలో ప్రస్తావించిన విధంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. అందుకోసం వచ్చే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ను సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. అదే విధంగా పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్ర పథకాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులు విడుదల చేయాలని విన్నవించారు. సీఎం వెంట రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదతరులున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో మాత్రమే అమలవుతున్న "ముస్తాబు" ఇకపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ స్కూళ్లల్లో ఈ కార్యక్రమాన్ని ఎల్లుండి నుంచే ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి తరగతి గదులను, పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తారన్నారు. అలాగే మొక్కలు పెంచడం,, వాటిని రక్షించడం వంటి కార్యక్రమాలపై అవగాహనా కల్పిస్తారని అన్నారు.కాగా గురువారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు స్వచ్ఛాంధ్రలో భాగంగా రాష్ట్రంలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అలాగే విద్యుత్ ఖర్చు యూనిట్ పై మరింత తగ్గేందుకు చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# 'తెలంగాణ రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి'

బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు. చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు. రాష్ట్రంలో 100-150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంపై ఖచ్చితంగా కోర్టుకు వెళ్తాం. పార్టీ ఫిరాయింపులు స్పీకర్‌కు కనుబడటం లేదా..పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా స్పీకర్ కు వినపడటం లేదట. పది మంది ఎమ్మెల్యేలు ఆడనా మగనా అని కూడా చెప్పుకోవడం లేదు. ఏ పార్టీనో చెప్పుకోవడం లేదు. 70 ఏళ్లు నిండిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మారాల్సిన అవసరం ఏం వచ్చింది. అసెంబ్లీలో మొఖం చాటేస్తున్నారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లున్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతాడు. అడ్డుమారి గుడ్డిదెబ్బలో రేవంత్ సీఎం అయిండు. కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు కూడా కోపం లేదు. జనవరిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడదాం. కేసీఆర్ హయాంలో కేంద్రం ఉత్తమ పంచాయతీల అవార్డులు ఇస్తే తెలంగాణకే 30 శాతం వచ్చాయి. రేవంత్ రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టాడు. ప్రభుత్వాన్ని నడిపేందుకు రేవంత్ కు చేతకావడం లేదు. కరోన సమయంలో ఏ సంక్షేమ పథకం ఆగలేదు. కేసీఆర్ సీఎం అయ్యే నాటికి 72 వేల కోట్ల అప్పు ఉంది. పదేళ్ల తర్వాత రెండు లక్షల ఎనభై వేల కోట్లు అప్పు అయిందని కాగ్ చెప్తోంది.. కానీ కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఆరేడు లక్షల కోట్ల అప్పు అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఏనాడు ఓట్ల కోసం కాంగ్రెస్ నేతల్లా కేసీఆర్ అబద్ధాలు చెప్పలేదు. బీఆర్ఎస్ గెలిచిన చోట్ల సంక్షేమ పథకాలు అమలు చేయమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటున్నారు.. అదేం రేవంత్ అత్త సొమ్ము కాదు.. రేవంత్ డబ్బులు ఇవ్వడం లేదని ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తరం రాస్తున్నారు. ప్రతీ జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాం. సర్పంచులపై కేసులు వేసినా భయపడాల్సిన పరిస్థితి లేదు' అని విమర్శించారు.వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ విజయం సాధించాలని, అధినేత కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని, భవిష్యత్‌లో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా పునాది వేసిందన్నారు. గురువారం భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొన్న కేటీఆర్.. వారిని సన్మానించిన అనంతరం మాట్లాడారు. పెద్దలు చెప్పినట్టు ఎక్కడైతే పోగొట్టుకున్నామో.. అక్కడే వెతుక్కోవాలన్న నానుడిని నిజం చేస్తూ ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓడినా.. నేడు భువనగిరి జిల్లా వ్యాప్తంగా 161 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన విజయాలు.. పార్టీకి వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వికృత రాజకీయాలకు పాల్పడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్లగొండలో అభ్యర్థిపై దాడిచేసి అమానవీయంగా మూత్రం తాగించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. అధికార దుర్వినియోగంతో రీకౌంటింగ్ పేరిట మన గెలుపును దొంగిలించిన 150 గ్రామాల్లో కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామన్నారు. మీరు ధైర్యంగా ఉండండి, పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు.

మూడు ఫీట్లు ఉన్నా.. 30 ఫీట్ల డైలాగులు

సీఎం రేవంత్‌రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా.. ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసి మోసపోయామని క్షేత్రస్థాయిలో ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు.

# రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు

నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రం పాలవుతోందని అన్నారు. ఆ నీటిని ఒడిసి పట్టి రాష్ట్ర అవసరాలకు, ముఖ్యంగా కరువు ప్రాంతమైన రాయలసీమకు తరలించే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను ఎదుర్కొనేందుకు తాము కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. ఎగువ రాష్ట్రమైన తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం అనుమతులు ఇచ్చినప్పుడు, దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టే ప్రాజెక్టులకు కూడా అదే రీతిన అనుమతులు ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని తాము కేంద్ర మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలియజేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయాలకు అతీతంగా తెలుగు జాతి మొత్తం బాగుండాలని కోరుకునే వ్యక్తి అని మంత్రి నిమ్మల కొనియాడారు. కేవలం ఓట్లు, సీట్ల కోసం కాకుండా భావి తరాల బాగు కోసం చంద్రబాబు నిరంతరం తపిస్తుంటారని పేర్కొన్నారు. గోదావరి నుంచి మిగులు జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లించడం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోని రైతులకు మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వరద సమయంలో సముద్రంలో కలిసే అదనపు జలాలను మాత్రమే వాడుకోవాలని చూస్తున్నామని అన్నారు. దీనివల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి నష్టం కలగదని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటూనే, పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు కొనసాగిస్తమని స్పష్టం చేశారు. అదే విధంగా జలవనరుల అభివృద్ధికి కృషి చేస్తామని నిమ్మల రామానాయుడు అన్నారు.ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఫలితంగా 98 శాతానికిపైగా భారతీయ ఉత్పత్తులపై ఒమన్‌లో సుంకాలు సున్నాకు చేరుకోనున్నాయి. ఎలాంటి సుంకాలు లేకుండానే భారతీయ వస్త్రాలు, వ్యవసాయ, తోలు సహా పలు ఉత్పత్తులను ఒమన్‌లో విక్రయించుకోవచ్చు. అదేసమయంలో ఒమన్ నుంచి దిగుమతి అయ్యే ఖర్జూరం, మార్బుల్స్, పెట్రో కెమికల్స్ సహా పలు ఉత్పత్తులపై సుంకాలను భారత్ తగ్గించనుంది. ఈ ఒప్పందం వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం ఏకంగా 50 శాతం సుంకాలు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఒమన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం సానుకూల పరిణామం అని నిపుణులు చెబుతున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఎఫ్‌టీఏపై భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ వాణిజ్య మంత్రి ఖాయిస్ బిన్ మొహమ్మద్ అల్ యూసుఫ్ సంతకాలు చేశారు. దీన్ని అధికారికంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సెపా)గా పిలుస్తున్నారు. భారతదేశం ఒమన్‌కు చేసే ఎగుమతుల్లో 99.38 శాతం ఉత్పత్తులపై జీరో%-%డ్యూటీ అమల్లోకి రానుంది. భారతీయ సంప్రదాయ ఔషధాలపైనా ఒమన్ సున్నా సుంకాలు విధించబోతోంది. దీనివల్ల ఇండియాలోని ఆయుష్, వెల్‌నెస్ రంగాలకు లబ్ధి చేకూరనుంది. భారత్ నుంచి ఎగుమతి అయ్యే బంగారు ఆభరణాలు, తోలు, పాదరక్షలు, క్రీడా పరికరాలు, సామగ్రి, ప్లాస్టిక్, ఫర్నిచర్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఫార్మా, వైద్య పరికరాలు, ఆటోమొబైల్ పరికరాలపై ఎలాంటి పన్ను ఉండదు. కంప్యూటర్ సంబంధిత సేవలు, వ్యాపార, వృత్తి సేవలు, ఆడియో-విజువల్, పరిశోధనం-అభివృద్ధి, విద్య, ఆరోగ్య సేవలపైనా ఒమన్ ప్రభుత్వం సుంకాలు తగ్గించబోతోంది. ఒమన్ 12.52 బిలియన్ డాలర్ల విలువైన సేవలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇందులో ఇండియా వాటా కేవలం 5.31 శాతంగా ఉంది. ఎఫ్‌టీఏతో ఈ వాటా మరింత పెరగనుంది.

# వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల కార్యక్రమం సూపర్ సక్సెస్

ప్రజారోగ్యానికి వైఎస్ జగన్ బాసటగా నిలిచారు. ప్రైవేటీకరణ పేరుతో స్కాం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్ జగన్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే జైలుకు పంపుతామంటూ హెచ్చరించారు.గవర్నర్‌ని కలిసి కోటి 4 లక్షల 11,136 సంతకాల ప్రతులు అందజేత చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని వినతించారు. జగన్ రాకతో విజయవాడ రోడ్లు కిటకిటలాడాయి. అన్ని వర్గాల ప్రజల నుంచి వైఎస్ జగన్ పోరాటానికి మద్దతు లభించింది. కార్యక్రమం సక్సెస్ కావడం పార్టీ కేడర్‌కు ఫుల్ జోష్ ఇచ్చింది.రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గవర్నర్‌కు నివేదించామని, ఈ పోరాటం ఇంతటితో ఆగదని.. న్యాయ పోరాటం.. ప్రజల్లోకి వెళ్లి పోరాటం కూడా చేస్తామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులతో కూడిన 26 వాహనాలను (గురువారం డిసెంబర్ 18)న లోక్‌భవన్‌కు తరలించారు. గవర్నర్ కార్యాలయ అధికారులు కె.రఘు (డిప్యూటీ సెక్రటరీ టు గవర్నర్), ఎన్.వెంకటరామాంజనేయులు (ఏడీసీ) ఆ పత్రాలు పరిశీలించారు. వాటన్నింటినీ వైఎస్ జగన్ తన భేటీలో గవర్నర్‌కు చూపారు. తాడేపల్లి లోని తన నివాసం నుంచి బయలు దేరిన వైఎస్ జగన్ నేరుగా తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని సందర్శించి నివాళులర్పించారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.ఈ బిల్లును సూక్ష్మ పరిశీలన నిమిత్తం పార్లమెంటరీ కమిటీకి పంపాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేయగా.. స్పీకర్ ఓంబిర్లా నిరాకరించారు. బిల్లుపై సుదీర్ఘ చర్చ జరిగిందని, అన్నీ పార్టీలకూ చెందిన 98 మంది ఎంపీలు దీనిపై బుధవారం అర్ధరాత్రి దాకా మాట్లాడారని ఆయన గుర్తుచేశారు. కాగా.. రెండు దశాబ్దాల క్రితం యూపీఏ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టంలోని లోపాలను సవరించేందుకే ఈ బిల్లును రూపొందించామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌పైన.. తాను మాట్లాడుతున్నప్పుడు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ బిల్లు కాపీలను చించేస్తున్న విపక్ష ఎంపీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహాత్ముడి ఆదర్శాలను పలుమార్లు హత్య చేసిన ఆ పార్టీ ఆయన పేరును రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే వాడుకుంటోందని దుయ్యబట్టారు.

# ధైర్యం ఉంటే జైలుకు పంపు

జగన్ కుట్రలకు తెరతీస్తున్నారని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల కోసం ప్రైవేటు సంస్థలు వస్తే జగన్ బెదిరించే పరిస్థితికి వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిలేదని విమర్శించారు. కోటి సంతకాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం హీటెక్కింది. వైసీపీ వర్సెస్ బీజేపీగా మారిపోయింది. కూటమి సర్కార్‌పై వైసీపీ చేస్తున్న విమర్శలకు బీజేపీ సైతం అదే స్థాయిలో కౌంటర్లు ఇస్తోంది.పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ కాక రేపుతున్నాయి. దీంతో వైఎస్ జగన్, మంత్రి సత్యకుమార్ యాదవ్ మధ్య సవాళ్ల వార్ నడుస్తోంది. ఇప్పుడు ఈ రెండు పార్టీ వ్యవహారం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమర్థవంతంగా పాలన అందిస్తోంది. ఇందులో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని తీసుకురావడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(%ంతీ జశీఅస్త్రతీవంం ౄఖీఎ%) వ్యతిరేకించింది. ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టింది. తమ హయాంలో తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపించింది. ఈ మేరకు ఉద్యమం చేపట్టింది. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టింది. ఈ ప్రతులను గవర్నర్‌కు అప్పగించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని తిరస్కరించాలని కోరింది.ఇంతవరకూ బాగానే ఉన్నా.. గవర్నర్‌ను కలిసిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ చేసిన కామెంట్స్ మాత్రం చాలా సెన్సేషన్ అయ్యాయి. దీంతో రాష్ట్ర బీజేపీ నొచ్చుకుంది. తాము అధికారంలో వస్తే తప్పుడు విధానాలతో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను రద్దు చేయడంతో పాటు ఆ నిర్ణయం తీసుకున్న నాయకులను, మెడికల్ కాలేజీలను సొంతం చేసుకున్న వారిని అరెస్ట్ చేస్తామని వైఎస్ జగన్ హెచ్చరించడాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఇకపై సై అంటే సై అనే సంకేతాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పీపీపీ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదని, రాష్ట్రంలో మంత్రిగా ఉన్నానని కాబట్టి తనను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. జగన్‌కు దమ్ముంటే ముందుగా తనను జైలుకు పంపాలని, సీబీఐ విచారణ కోరాలని ఛాలెంజ్ చేశారు. మెడికల్ కాలేజీ విషయంలో తన ఆటవిక మనస్తత్వాన్ని జగన్ బయటపెట్టారని విమర్శించారు. మెడికల్ కాలేజీలను నిర్మించేందుకు ముందుకు వస్తున్న సంస్థల వెంట్రుక కూడా పీకలేరంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు జగన్ కేసుల పుట్టుపూర్వత్రాలను కూడా మంత్రి సత్యకుమార్ బయటకు తీశారు. జగన్‌పై 30 కేసులున్నాయని, ముందు వాటిని చూసుకోవాలని హితవు పలికారు. అయితే జగన్‌పై వివిధ కేసులున్న విషయం దేశమంతా తెలుసు. ఆ కేసుల విచారణ కొనసాగుతోంది. కొన్ని కేసుల్లో వాదనలు వినిపిస్తున్నారు.

# నిరుపేద కుటుంబానికి బొజ్జల బృందమ్మ ఆర్థిక సహాయం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి పట్టణం కైకాల వీధికి చెందిన నిరుపేద కుటుంబాన్ని శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న శేఖర్ కుటుంబాన్ని ఆమె ఆప్యాయంగా పలకరించి, వారి కష్టాలు తెలుసుకున్నారు.శేఖర్ భార్య గత కొంతకాలంగా గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బొజ్జల బృందమ్మ , మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ సందర్భంగా ఆమె రూ.5,000/-ల ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులోనూ వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అండగా నిలిచిన బొజ్జల బృందమ్మ చర్యను స్థానికులు అభినందించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 19 రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తిలో ఈరోజు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యులు మరియు విద్యా జ్యోతి స్కూల్ విద్యార్థులు కలసి పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమంలో భాగంగా నాలుగు మాడ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసుపులేటి పార్థసారథి, సెకరెటరీ పి.సుధాకర్ రోటరీ క్లబ్ సభ్యులు వేణుగోపాల్, డాక్టర్ వెంకటరమణ, కంద్రిగ ఉమా, చంద్రప్ప , వెంకట ముని, గురపచెట్టి, సిద్దులయ్య, ప్రమీల, సదానందం, జనార్ధన్, చెంగరెడ్డి, కృష్ణ కుమార్ ,విజయ్ కుమార్, మేఘదీప్, శ్యామ్, మరియు ఇతర సభ్యులు విద్యా జ్యోతి కరస్పాండెంట్ సి ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది కృష్ణ, షబ్బీర్ , శ్రీకాళహస్తి డి.ఎస్.పి మరియు వన్ టౌన్ సిఐ ఎస్ఐ ఎన్ వెంకటసుబ్బ రెడ్డి పై అందరి సహకారంతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ దిగ్విజయం చేయడం జరిగింది.

# వై.యస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆత్మీయ పిలుపు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 19 : రిపోర్టర్ : మునిరత్నం**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్న విషయం నియోజకవర్గ ప్రజలకు విధితమే. అందులో భాగంగా డిసెంబర్ 20 వ తేదీ, శనివారం ఉదయం 09:00 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం లోని రామసేతు వంతెన (పాత బ్రిడ్జ్, రవి మెస్) వద్ద నుండి జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయని, కావున ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణ మరియు మండల, ఏర్పేడు మండలం, రేణిగుంట టౌన్ మరియు మండలం మరియు తొట్టంబేడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు అనుబంధ విభాగాల సభ్యులు ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొనవలసిందిగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరుకున్నారు.

# క్రిస్మస్ న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో సైబర్ మోసాలు ?

**- జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**

**తిరుపతి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 19: రిపోర్టర్ : మునిరత్నం**



క్రిస్మస్, నూతన సంవత్సర పండుగల నేపథ్యంలో “క్రిస్మస్ గిఫ్ట్”, “న్యూ ఇయర్ గిఫ్ట్” పేరుతో నకిలీ లింక్‌లు పంపిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసే అవకాశాలు ఉన్నాయని తిరుపతి జిల్లా పోలీస్ అధికారి ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ హెచ్చరించారు. అటువంటి లింక్‌లను క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాల్లోని నగదు మాయం అయ్యే ప్రమాదం ఉందన్నారు. పండుగ సీజన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు, గిఫ్ట్ కార్డులు గెలుచుకున్నట్లు సందేశాలు పంపి ఫేస్‌బుక్, వాట్సాప్, ఇమెయిల్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అపరిచిత లింక్‌లు క్లిక్ చేయరాదు, అనుమానాస్పద %ూాఖ% ఫైళ్లను డౌన్‌లోడ్ చేయరాదు, పాన్ కార్డు, బ్యాంక్ వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయరాదని సూచించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ హెల్ప్‌లైన్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఐగ్రో లో వివిధ క్రీడాంశాల ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు

**గాయత్రి వార్తలు, డిసెంబర్ 19:**

స్థానిక ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో నేషనల్ ఎడ్యుకేషనల్ డే మరియు జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 12,13,14 తేదీలలో జరిగే ఐగ్రో స్పోర్ట్స్ డే క్రీడా పోటీల వేడుకలను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నరసరావుపేట జేఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ జి.పీ.రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్, ప్రిన్సిపల్ దీవి శేష సాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జ్ సభ్యులు ఎస్.కె. జిలాని మాలిక్,సత్యనారాయణ,శ్రీనివాసరావు,ఎ ాంబశివరావు,ఖాసిం,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జి.పీ.రాజు మాట్లాడుతూ ఐగ్రో స్కూల్‌లో జరిగే ఆటల పోటీలకు, సాంస్కృతిక కార్యక్రమాల వేడుకలకు గౌరవ అతిథిగా రావడం ఎంతో ఆనందంగా ఉందనీ,స్పోర్ట్స్ డే కేవలం పతకాలు లేదా ట్రోఫీలను గెలవడం గురించి మాత్రమే కాదనీ,క్రీడలలో పాల్గొనడం,జట్టుకృషి,క్రమశిక్షణ, పట్టుదల యొక్క స్ఫూర్తిని జరుపుకోవడం, నేటి ప్రపంచంలో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తికి సమాన ప్రాముఖ్యత ఇచ్చే పాఠశాలను చూడటం ఎంతో సంతోషంగా ఉందనీ, విద్యార్థులు మైదానంలో నేర్చుకునే పాఠాలు టీమ్ వర్క్, గౌరవం, స్థితిస్థాపకత, సరసమైన ఆట జీవితాంతం మార్గనిర్దేశం చేస్తాయన్నారు.విజయలు మాత్రమే



లక్ష్యం కాకుండా,ప్రతి ఆటలో మీరు చూపించే ఆత్మవిశ్వాసం, నైతికత, క్రీడాస్ఫూర్తే నిజమైన విజయలన్నారు.పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులతో వివిధ క్రీడాంశాలలో ఆటల పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, క్రీడలను, సంస్కృతి కార్యక్రమాలను వీక్షించటానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లతో, అన్ని సదుపాలతో మౌలిక వసతులు ఉన్నాయని, విద్యార్థులకు తమ పాఠశాల ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో ఆయా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలురు,బాలికలు జట్టు క్రీడలతో పాటు వ్యక్తిగత విభాగాలలో కూడా విశేషంగా రాణించేరు. పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్,అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రారంభములో విద్యార్థులు చేసిన టీమ్స్ మార్చిఫస్ట్, క్రీడాజ్యోతి ప్రదర్శన, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యాక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# ఏపీ యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ..

**గాయత్రి వార్తలు, డిసెంబర్ 19:**

వినుకొండ ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వారి ఆధ్వర్యంలో గుంటూరు పట్టణంలోని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యత్వం నమోదు చేసుకున్నటువంటి ప్రతి జర్నలిస్ట్ సోదరునికి ఫ్యామిలీ హెల్త్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులు జగన్ అధ్యక్షులు భువన, కార్యదర్శి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం 1957వ సంవత్సరంలో స్థాపించడం జరిగిందన్నారు నాటినుండి నేటి వరకు ప్రతి జర్నలిస్ట్ సోదరునికి అండగా ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. నేడు ప్రభుత్వ గుర్తింపు ఉన్నటువంటి జర్నలిస్టు సోదరులకు అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డ్, ఇంటి స్థలాలు, ఫ్రీ బస్ పాసులు, రైల్వే పాసులు, వారి పిల్లలకు 50 శాతం రాయితీతో కూడిన విద్య ఇవన్నీ ఏపీ యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు గారు మరియు రాష్ట్ర, జిల్లా నాయకుల పోరాట ఫలితంగానే సాధించుకున్నవి అని తెలియజేశారు. అనంతరం లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందజేసినటువంటి హెల్త్ కార్డులను జర్నలిస్టులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం ప్రింట్ అండ్




ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారెళ్ళ రమేష్, యార్లగడ్డ బుజ్జి ప్రధాన కార్యదర్శి సందు కోటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రేసిడెండ్ కోటేశ్వరరావు,ట్రెజరర్ అన్నా మల్లికార్జునరావు, సీనియర్ జర్నలిస్టులు యార్లగడ్డ ఆజాద్, లగడపాటి వెంకట్రావు, ప్రకాష్ , లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది మరియు నియోజకవర్గంలోని జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో డాక్టర్ జాస్తి భేటీ

**- ఆంధ్రప్రదేశ్ లోని ప్రాచీన చారిత్రక కట్టడాలు మ్యూజియంలను అభివృద్ధి చేయండి**

**- కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో పనిచేస్తున్న క్యాజువల్ లేబర్ సమస్యలను పరిష్కరించండి 8 నెలల జీతాలు చెల్లించండి**





గురువారం రాత్రి ఢిల్లీలోని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు భేటీ అయ్యారు ఈ మేరకు కేంద్ర మంత్రి నివాసంలో ఆయన కార్యాలయంలో కలిసి ఆంధ్రప్రదేశ్ లోని కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ పరిధిలో క్యాజువల్ లేబర్ 8 నెలలుగా జీతాలు లేక వారు పడుతున్న బాధలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు గతంలోనే క్యాట్ ఆదేశాలు ఉన్నా విధులకు రావద్దంటూ అమరావతి సర్కిల్ ఉన్నతాధికారులు వేధిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సమగ్ర వివరాలతో ఒక వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి ఇచ్చారు ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జున కొండ ఐలాండ్ మ్యూజియంకు ఐదు గ్యాలరీల ఉడెన్ ఫ్లోరింగ్ కు 40 లక్షలు, త్రీడి డిజిటలైజేషన్ యాంటిక్యూటివ్స్ (50 ) డిస్ప్లే గ్యాలరీస్ కి రూపాయలు 6,25,000 మరియు ఏ ఎస్ ఐ అమరావతి మ్యూజియంకు త్రీడి డిజిటలైజేషన్ యాంటిక్యూటివ్స్ (50 ) డిస్ప్లే కు 6,25,000 అదనపు నిధులను మంజూరి చేసినందుకు కేంద్రమంత్రి కి కృతజ్ఞతలు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా ఢిల్లీలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ అమరావతి సర్కిల్ లో పనిచేస్తున్న 150 మంది క్యాజువల్ లేబర్ కు త్వరలో జీతాలు చెల్లించే విధంగా కృషి చేస్తానని, వారికి డ్యూటీ లో ఏ ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఉన్నతాధికారులకు ఆదేశాల ఇస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాచీన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఏఎస్ఐ అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వెంకటరత్నం ఉన్నారు

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

**గాయత్రి వార్తలు, డిసెంబర్ 19:**



చీరాల గడియారస్థంభం సెంటర్లో భారతదేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తిపై చెప్పుతో దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజాసంఘాల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ గౌరవం కాపాడడం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు దేశ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎన్. బాబూరావు, గోశాల ఆశీర్వాదం, లింగం జయరావు, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు





మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీవేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. గత ఏడాదిలో తమన్నా నటించిన ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో



## ఛాన్సు లేకపోయినా శ్రీలీల అదే క్రేజ్!



'గుంటూరు కారం' తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన 'రాబిన్ హుడ్' తో వైఫల్యం తప్పలేదు. గుంటూరు కారం తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన రాబిన్ హుడ్ తో వైఫల్యం తప్పలేదు. పుష్ప-2 లో కిసిక్ పాటతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. ఈ క్రేజ్ తోనే అమ్మడు టాలీవుడ్ లో ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుంది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినా క్రేజీ బ్యూటీ వైరల్ అవుతుందంటే కారణం కిసిక్ సాంగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మాస్ జాతర, ఉస్తాద్ భగంత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు మినహా కొత్త అవకాశాలు అమ్మడికి రాలేదు. వచ్చిన అవకాశాలను కాదనుకుంటుంది. అయితే అమ్మడు మనసంతా బాలీవుడ్ పై ఉంది. ఇప్ప టికే అక్కడ కొన్ని సినిమాలకు కమిట్ అయింది. ఆషీకి-3 సహా మరో చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని కథలు విన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి సొంత భాషలో వచ్చిన అంటే సరైన కారణం మాత్రం బయటకు రాలేదు. డేట్లు సర్దుబాటు కాక వదులుకున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుంటే శ్రీలీల తల్లి బాలీ వుడ్ సినిమాలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తుందనే వార్త వినిపిస్తుంది. తెలుగు కంటే ఇతర భాషలే ఉత్త మంగా మామ్ భావిస్తోందట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. సాధారణంగా ఓ నటి సొంత భాషలో వస్తోన్న అవకాశాలు వదిలేసి ఇతర భాషలకు వెళ్తే నెగిటివిటీ స్ప్రెడ్ అవుతుంది. కానీ శ్రీలీల విషయంలో ఎలాంటి నెగిటిటీ తెరపైకి రాలేదు. ఆరకంగా శ్రీలీలకు పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే.

## సమంత, అనుష్క ప్రయాణం ఒకేలా!



అనుష్క ఇమేజ్కి అవకాశాలు రాకపోవడం ఏంటి? అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. తర్వాత అనుష్క సినిమాల వేగం తగ్గిన సంగతి తెలిసిందే. నిశబ్దం,మిస్ పొలిశెట్టి మిస్టర్ పొలిశెట్టిలో నటించింది. ఆ రెండు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ప్రస్తుతం ఘాటీలో నటిస్తోంది. మాలీవుడ్ లో కత్నార్ సినిమాతో ఎంట్రీ ఇస్తుంది. అనుష్క చేతిలో ఈ రెండు సినిమాలు మినిహా కొత్త ప్రాజెక్ట్ లు ఏవి లేవు. మరి అనుష్క అవకాశాలు రాక చేయలేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అంటే అందులో రెండవదే ఖాయం చేసుకోవాలి. అనుష్క సినిమాలు చేస్తాన నేలాగా నీ అడ్వాన్సులు ఇవ్వడానికి నిర్మాతలు క్యూ కడతారు. అనుష్క కోసమే కథలు పట్టుకుని దర్శకులు సిద్దంగా ఉన్నారు. కానీ అనుష్కనే సిద్దంగా లేక బాగా నచ్చిన స్క్రిప్ట్ లు మినహా చేయడం లేదు. సరిగ్గా ఇదే పరిస్థితుల్లో సమంత కూడా కనిపిస్తుంది. ఖుషీ తర్వాత సమంత సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా నుంచి తిరిగొచ్చిన తర్వాత నిర్మాతగా మారింది. ఇప్పటికే శుభం అనే సినిమా కూడా రిలీజ్ చేసింది. అలాగే మా ఇంటి బంగారం అనే చిత్రం చేస్తుంది. అలాగే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సమంత ఏ కారణంగా సినిమాలు చేయలేదు? అన్న చర్చ మొదలైంది. అవకాశాలు రాక చేయడం లేదా? వచ్చినా వద్దనుకుంటుందా? అన్న డిస్కషన్ మధ్య సమంతకు అవకాశాలు రాక పోవడం ఏంటి? కో అంటే కోటి మంది నిర్మాతలు ఆమెతో వచ్చి సినిమా చేయడానికి సిద్దంగా ఉన్నారన్నది మెజార్టీ వర్గం మాట. సమంత సీరియస్ గా దృష్టి పెడితే అవకాశాలు రాకుండా ఉంటాయా? అని అంటున్నారు. అనారోగ్య పరంగా తాను ఎదుర్కున్న పరిస్థితుల కారణంగానే సమంత సినిమాలపై దృష్టి పెట్టలేదు అన్న వాదనా తెరపైకి వస్తోంది.

# బీచ్‌లు సిస్టర్స్ ముద్దు రచ్చ రచ్చ



టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా కాజల్ సినిమాలు తగ్గాయి, కానీ ఆమెకు ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత కూడా ముందులా నటించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో ఆమెకు మునుపటి మాదిరిగా సినిమా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి ఉన్న గౌరవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా కాజల్ చేసిన ఎన్నో సినిమాలు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచాయి. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ అనే విషయం తెల్సిందే. ఇటీవల మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప' సినిమాలోనూ అత్యంత కీలకమైన పార్వతిదేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో లీడ్ రోల్స్ కాకుండా ఇలా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ వస్తున్న కాజల్ అగర్వాల్ ఛాన్స్ లభిస్తే లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించేందుకు, యాక్షన్ సీన్స్ కు కూడా రెడీ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పటికీ అదే అందం, అదే ఫిజిక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. తాజాగా మరోసారి కాజల్ అగర్వాల్ ఫోటోలు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నాయి. ఈసారి ఆమె సిస్టర్ నిషా అగర్వాల్‌తో ఉన్న ఫోటోలు కావడంతో పాటు బీచ్‌లో బికినీలో ఉండటంతో మరింతగా చూపు ఆకర్షిస్తున్నాయి. కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ట్రిప్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రిప్‌లో తీసుకున్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా నిషా అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కాజల్ అగర్వాల్‌కి బీచ్‌లో కూర్చుని ముద్దు పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు సిస్టర్స్ బీచ్‌లో బికినీలో ఉన్నారు. సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో బికినీలో ఉంటే చూపు తిప్పడం కష్టం. అలాంటిది ఇద్దరు సిస్టర్స్ బికినీలో ఉండటంతో చూపు తిప్పలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ మాత్రమే కాకుండా నిషా అగర్వాల్ కూడా చాలా అందంగా ఉందని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి. సముద్రంలో వీరిద్దరూ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ కావడంతో నిషా అగర్వాల్‌కి అదృష్టం కలిసి రాలేదు కానీ, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం దక్కి ఉంటే తప్పకుండా పెద్ద హీరోయిన్‌గా పేరు దక్కించుకుని ఉండేది అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిషా అగర్వాల్ పలు సినిమాల్లో నటించినప్పటికీ లక్ కలిసి రాకపోవడంతో హిట్ పడలేదు. దాంతో అక్క కాజల్ కంటే ముందే పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలో స్థిర పడింది. ఇప్పుడు చెల్లితో పాటు అక్క కాజల్ అగర్వాల్ కూడా సంసార జీవితంలో స్థిర పడింది. వీరిని ఇలా చూసిన వారు చాలా మంది ఇద్దరు కలిసి ఏదైనా ఒక సినిమాలో నటిస్తే బాగుండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.



# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!





సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యునరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కాస్త హిట్ ఫాంలో ఉన్న హీరోయిన్స్ ఐతే 5, 6 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. ఎలాగు తీసేది పాన్ ఇండియా సినిమా కాబట్టు బడ్జెట్ 200, 300 కోట్లు పెడుతున్నప్పుడు హీరోయిన్స్ అడిగిన రెమ్యునరేషన్ ఇచ్చేందుకు నిర్మాతలు సైతం ఓకే అనేస్తున్నారు. రుక్మిణి వసంత్ మాత్రం తెలుగులో ఎన్టీఆర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. మరి ఈ సినిమా అమ్మడికి ఏ రేంజ్ క్రేజ్ తెస్తుందో చూడాలి. ఎన్టీఆర్ సినిమా చేస్తుంది కాబట్టి ఆ తర్వాత అమ్మడికి తెలుగులో వరుస స్టార్ ఛాన్స్ లు వస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# ఐటం పాట కోసం కరీనా కపూర్ ని ట్రై చేస్తున్నారా?






ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ నత్త నడకన సాగిన షూటింగ్ ఇప్పుడు పరుగులు పెడుతోంది. చక్కా చకా షూటింగ్ పూర్తిచేసే పనిలో పడ్డారు. జులై తొలి వారంలో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అందులో ప్రభాస్ కూడా పాల్గొంటాడు. అది పూర్తయితే చిత్రీకరణ దాదాపు పూర్తయినట్లే. అటుపై పాటల చిత్రీకరణ మొద లవుతుంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటం సాంగ్ కూడా ఉంది. ప్రభాస్ మాస్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఆ పాటను డిజైన్ చేస్తున్నారు. తొలుత ఈ పాట కోసం థమన్ ఓ బాలీవుడ్ సినిమా గీతాన్ని రీమిక్స్ చేయాలని భావించాడు. కానీ తర్వాత ఆలోచన విరమించుకుని ఓ ఫ్రెష్ సాంగ్ తోనే రావాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలోనే ఆ పాటలో ఐటం భాగమా లేడీ సూపర్ స్టార్ నయనతార అయితే బాగుంటుందనుకున్నారు. ఆమెను అప్రోచ్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే నయన్ ఆ పాటలో నటించడానికి అంగీకరించలేదని తేలింది. ఆ తర్వాత మళ్లీ ఐటం సాగ్ చర్చ రాలేదు. ప్రభాస్ పౌజీ షూటింగ్ లో బిజీగా ఉండం..రాజాసాబ్ హోల్డ్ లో పడటంతో ఎలాంటి చర్చ రాలేదు. తాజాగా షూట్ ప్రారంభమైన నేపథ్యంలో మళ్లీ ఐటం పాట లో హీరోయిన్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇండస్ట్రీలో మళ్లీ వాడి వేడి చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో మారుతి ఏకంగా బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ కోసమే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఓ ఏజెన్సీ ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. మరి ఈ ఆఫర్ విషయంలో కరీనా ఎలా స్పందిస్తుందో చూడాలి. కరీనా కపూర్ బాలీవుడ్ లో పెద్ద హీరోయిన్. తనకంటూ ఓ ఇమేజ్ ఉంది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కరీనా ఐటం పాటలకు ఒప్పు కుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# క్యూటీ పూల్ సైడ్ స్పెషల్ ట్రీట్



క్యూట్ లుక్స్ తో కుర్రకారు హృదయాలను గెలుచుకున్న యంగ్ బ్యూటీ త్రిధా చౌదరి. హిందీ, బెంగాలీ, తెలుగు చిత్రాలలో నటిస్తున్న ఈ భామ ఆశ్రమ్ వెబ్ సిరీస్ లో వేడెక్కించే పెర్ఫామెన్సెస్ తో మతులు చెడగొట్టింది. త్రిధా ఈ సిరీస్ లో రెచ్చిపోయి బోల్డ్ సన్నివేశాల్లో నటించింది. ఇప్పటికే అరడజను పైగా వెబ్ సిరీస్ లలో నటించి తన ప్రతిభను నిరూపించింది. సినిమాల పరంగాను బోల్డ్ కంటెంట్ కి అభ్యంతరం చెప్పని భామగా గుర్తింపు పొందింది. మరోవైపు త్రిధా వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఈ క్యూటీ గ్లామర్ ఎలివేషన్ కి ఎంతమాత్రం అభ్యంతరం చెప్పదు. తాజా ఫోటోషూట్ లో త్రిధా పూల్ సైడ్ అర్ధనగ్నంగా కనిపించింది. కొలనులో ఈదేందుకు సిద్ధమైన త్రిధా థై సొగసులను ఆవిష్కరిస్తూ కొంటెగా ఫోజులిచ్చింది. అయితే స్విమ్ చేయడానికి వెళుతూ ఇలాంటి ఫుల్ హ్యాండ్ డ్రెస్ తొడుక్కోవడం ఆశ్చర్యపరుస్తోంది. గాజు గ్లాసు, అందులో పానీయం, నిమ్మకాయ ఈ కాంబినేషన్ ఏమిటో కూడా అభిమానులకు అర్థం కావడం లేదు. త్రిధా ఒక్క మాట కూడా మాట్లాడకుండా కోటి భావనలు మదిలో మెదిలేలా అందమైన లుక్కుతో కట్టి పడేస్తోంది. అదే సమయంలో క్యూటీ .. హాటీ .. లవ్ లీ అంటూ యూత్ కోరస్ పాడుతూ త్రిధానే తథేకంగా వీక్షిస్తున్నారు. ప్రస్తుతం త్రిధా ఏ సినిమాలో నటిస్తోందో వెల్లడించలేదు. తదుపరి ప్రాజెక్టులపై అప్ డేట్ ఇస్తుందేమో చూడాలి.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.